# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine from The Telugu Fine Arts Society, Inc.*








శుభము నిచ్చు ముగాది
సుధావర్షపు నాంది
సుఖ సంపదల గాది
అవును! బ్రతుకు పునాది

—మీరా

**క్రోధన ఉగాది ప్రత్యేక సంచిక:** వివిధ సాంస్కృతిక కార్యక్రమ వివరములకు 6,7 పేజీలు చూడండి. TAX INFO: P. 18

BULK RATE
U.S.POSTAGE
PAID

TO:

APRIL
1985

ADDRESS CORRECTION REQUESTED

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సాహిత్య పత్రిక

సంపుటి 2: ఏప్రిల్ 1985 సంచిక: 4

**The Telugu Fine Arts Society, Inc.**

(A Not for Profit Corporation)

77 Hillcrest Avenue, Morristown, N.J. 07960

తెలుగు కళాసమితి



**Board of Trustees 1984 - 1986**

*President*
Dr. Rama K. Jonnada
(201) 267-1764

*Vice President*
Mrs. Bharathi Kondisetti
(201) 328-0759

Secretary
Mr. Ram A. Manchi
(718)232-1956

*Treasurer*
Dr. Muralikrishna Akkapeddi
(201) 267-7424

**Committee Chairpersons**

*Cultural*
Mrs. Vijaya Chalikonda
(201) 873-2420

*Educational*
Mr. Sankara Rao Polepalli
(201) 445-3279

Literary
Dr. K.V. Rao
(718) 886-4647

*Philanthrophic*
Dr. Raja Rao Bandaru
(201) 821-4268

*Social*
Mrs. Jagadamba Bangaru
(201) 780-2292



Editor:
Dr. Kidambi Raghunath
1 Wood Lake Drive
PISCATAWAY, NJ 08876
(201) 463-0876


....


WE ACKNOWLEDGE WITH THANKS THE EDITORS OF ANDHRA JYOTHI WEEKLY AND WISDOM MAGAZINES FOR ALLOWING US TO REPRINT MATERIAL FROM THEIR MAGAZINES.

ముఖచిత్రములు:
"ఉగాది పచ్చడి": శ్రీ ఎస్. టి. వి. రాజు
"కోయిల" శ్రీ వీరస్వామి.


**మామాట:** సభ్యులకు, సభ్యేతరులకు, మిత్రులకు యుగాది శుభాకాంక్షలు. ఈ క్రొత్త సంవత్సరంలో మీకు అనేక శుభములు జరుగవలెనని ఆశిస్తున్నాము. అనుకోకుండా ఈ సంవత్సరపు వేడుకలు శ్రీరామనవమి నాడు జరుగుచున్నవి. ఈ సంవత్సరం జూలై 5,6,7 ప్రాంతములలో లాస్ Angeles లో 5వ ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళనము జరుగుచున్నవి. TRANSFER OF CULTURE, TRANSFER OF TECHNOLOGY లకు ప్రాముఖ్యత యిస్తూ సభలు ఘనంగా జరుగబోతున్నవని కన్వీనర్ డా. రాఘవేంద్రప్రసాద్ ఈ మధ్య మనవాళ్ళను కలుసుకున్నప్పుడు చెప్పారు. మన తెలుగు కళాసమితి TANA లో సభ్యత్వము స్వీకరించుట మీకు విదితమే. ఎక్కువ సంఖ్యలలో ఈ కార్యక్రమములో పాల్గొనగలరని కోరుతున్నాము. సాంస్కృతిక కార్యక్రమములలో పాల్గొనదలచినవారు వెంటనే ఎంట్రీలను పంపండి. వివరములకు ఈ సంచిక మధ్య పేజీలోని Pamphlet ను చూడగలరు.

మే 25న వాషింగ్టన్ నుండి "శ్రీకృష్ణదేవరాయ విజయం" అను నాటకమును Morristown Area లో ప్రదర్శించుటకు సన్నాహములు జరుగుచున్నవి. అలాగే పద్మశ్రీ భానుమతీ రామకృష్ణ గారి పరిచయసభ, రాజ్యలక్ష్మీ బహుమాన గ్రహీత శ్రీమతి టంగుటూరి సూర్యకుమారి సన్మాన సభ, బుర్రకథ, కుమారి శోభానాయుడు నృత్యప్రదర్శనలు మన సమితి తరపున ఏర్పాటు చేస్తున్నాము. మీ సహాయ సహకారములు సమృద్ధిగా మాకు కావలె. ఈ వేసవిలో ఎన్నో కార్యక్రమములు జరుగుచున్నవి. వీటిని నిర్వహించుటలో మీ సలహాలు ఎంతో ముఖ్యం. కార్యకర్తలకెవరికైనా సంప్రదించండి.

ఈ యుగాది వేడుకలలో మన యువజన సమాఖ్య తాము రచించి, నిర్వహించి దర్శకత్వము వహించిన నాటకము ప్రదర్శిస్తున్నది. యువజనులను ప్రోత్సహించుట మా ప్రధానోద్దేశము. ముమ్ముందు మరింతమంది ముందుకు రాగలరనియే ఆశిస్తున్నాము. ఈ సందర్భములోనే మొట్టమొదటిసారిగా "పంచవీణ"ల కార్యక్రమము, మరో పెద్దల నాటిక సమర్పిస్తున్నాము. మీ అభిప్రాయములను తెలుపండి.

మొన్న 24 వతేదీన మన సమితి తరపున మారిస్ ప్లైన్స్‌లో తెలుగు స్కూలు స్థాపించబడినది. సభ్యులు ఈ సదవకాశమును పయోగించుకోగలరు. వివరములకు శ్రీమతి అక్కపెద్ది నిర్మల గారిని (201) 267-7424 సంప్రదించండి. ఉపాధ్యాయిని: శ్రీమతి రాధికా శాస్త్రి.

ఈ నెల స్థలాభావము చే "KNOW THY ROOTS" ప్రచురించబడలేదు. వచ్చే సంచికనుండి తప్పక ప్రచురిస్తాము.

సెలవు.

రామకృష్ణ జొన్నాడ
కిడాంబి రఘునాథ్

Please fill in the registration for the 5th Tana Conference. Attend in Large Numbers DETAILS IN THE CENTER PAGES. Please tell your friends also.

**ఈ సంవత్సరం ముఖ్యమైన పండుగలు:**

| | | | | | |
|---|---|---|---|---|---|
| మార్చి | 30,1985 | శ్రీరామనవమి | అక్టోబరు | 21,1985 | దుర్గాష్టమి |
| | | | | 22,1985 | మహర్నవమి |
| ఏప్రిల్ | 5,1985 | హనుమజ్జయంతి | | | |
| | 18,1985 | మాసశివరాత్రి | | 23,1985 | విజయదశమి |
| మే | 3,1985 | నృసింహజయంతి | నవంబరు | 11,1985 | నరకచతుర్దశి |
| | 4,1985 | వైశాఖపూర్ణిమ | | 12,1985 | దీపావళి |
| జూన్ | 16,1985 | మాసశివరాత్రి | | 16,1985 | నాగులచవితి |
| ఆగష్టు | 14,1986 | మాసశివరాత్రి | | 27,1985 | కార్తీకపూర్ణిమ |
| | 15,1985 | స్వాతంత్ర్యదినోత్సవం | డిసెంబరు | 17,1985 | సుబ్రహ్మణ్యషష్ఠి |
| | 30,1985 | రాఖీపూర్ణిమ | | 22,1985 | వైకుంఠఏకాదశి |
| సెప్టెంబరు | 7,1985 | శ్రీకృష్ణాష్టమి | జనవరి | 13,1986 | భోగి |
| | 13,1985 | మాసశివరాత్రి | | 14,1986 | సంక్రాంతి |
| | | | | 16,1986 | కనుమ |
| | 18,1985 | వినాయకచవితి | ఫిబ్రవరి | 12,1986 | వసంతోత్సవం |
| | 19,1985 | ఋషిపంచమి | ఏప్రిల్ | 10,1986 | ఉగాది. |

## BENEFITS TO MEMBERS OF TELUGU FINE ARTS SOCIETY

1. Receive our literary magazine "TELUGU JYOTI" every month, which contains: stories, cartoons, 20 interesting questions and answers, literary articles, poems and sonnets, important news about our mother land, description of mythological characters and stories, articles and essays depicting our cultural heritage especially directed towards the youth, art drawings, announcements about important events and many more.
2. Chance to participate in cultural events arranged by the society.
3. Annual membership directory to know about your friends and develop new acquaintances.
4. Opportunity to improve your telugu diction and teach to your offspring.
5. A forum to express your views and ideas for your betterment and that of your kin.
6. A medium to herald your achievements and those of your family.
7. A place to develop your artistic talents
8. Free advertisemnts/ announcements of important events in your life.
9. A means to foster friendship among your brothern and make them feel at home and wanted.

PLEASE JOIN AND SEE AND FEEL FOR YOURSELF THE ADVANTAGES UNIQUE TO YOU.

# The Telugu Fine Arts Society, Inc.

**(A Not for Profit Corporation)**

తెలుగు కళాసమితి

TELUGU FINE ARTS SOCIETY

## MEMBERSHIP APPLICATION FORM

19___ ( NEW/RENEWAL )

MEMBER: MR/MRS DR/MS ______________________________
LAST FIRST

SPOUSE: MR/MRS DR/MS ______________________________
LAST FIRST

CHILDREN/ DATE OF BIRTH ______________ ______________
______________ ______________
______________ ______________

ADDRESS: ______________________________
NO./STREET/APT.NO.

______________________________
CITY/STATE/ZIP CODE

PHONE: ______________________________

OCCUPATION: ______________ ______________
MEMBER'S SPOUSE'S

I DO NOT HAVE ANY OBJECTION TO PUBLISH MY NAME/SPOUSE'S NAME/ CHILDREN'S NAMS/CHILDREN'S AGES/ADDRESS/PHONE No/MY OCCUPATION/ SPOUSE'S OCCUPATION IN YOUR ANNUAL MEMBERSHIP DIRECTORY.

(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

DATE______________ SIGNATURE______________________

MEMBERSHIP: ( ) LIFE $100 ( ) FAMILY $15/YR.
( ) SINGLE $10/YR. ( ) STUDENT $5/YR.

CHILDREN ABOVE 18 YEARS AND WORKING SHOULD OBTAIN SEPARATE MEMBERSHIP.

PLEASE MAIL CHECKS WITH THE APPLICATION FORM TO, TFAS, C/O
Dr. Muralikrishna Akkapeddi, 40 Whitewood Drive,
Morrisplains, NJ 07950. Phone: (201) 267-7424

Children of the members automatically becomes members of the TELUGU YOUTH ASSOCIATION.

మన సంస్కృతీ రక్షణకు, భావితరములలో వ్యాపింప చేయుటకు, తెలుగు కళాసమితి పాటు పడుతున్నది!!!

# KAMALA ENTERPRISES

251 FRENCH ST.
NEW BRUNSWICK, NEW JERSEY
TEL (201)246-8262

**HOURS**
**Mon. - Fri. 5:00 - 8:00 P.M.**
**Sat. & Sun. 8: A.M. — 8 P.M.**

**SALE DAYS**
**March 22nd to**
**April 15th 1985**

*Buy $25 Worth of Groceries and Get a Surprise Gift*

**Dehradun Basmati Rice............$32.50/55 lb. bag**
**Toor Dal Oily (Best)..........................4.99/5 lbs.**
**Almond - Jumbo..............................8.49/5 lbs.**
**Gram Flour (Best)............................4.50/5 lbs.**
**Saffron in plastic bottle..............................1.50**
**Saffron..........................................19.99/1 oz.**

**1(oz.) SILVER Coins (Lakshmi, Statue of Liberty, Eagle) $9.99 ea.**
***Special Sale on Jewelery***

**DAL & BEANS**
MOONG WHOLE......................................3.95/5 lbs.
MOONG DAL (Plain)................................3.85/5 lbs.
MASOOR DAL (Red)................................2.75/5 lbs.
CHANA DAL............................................3.50/5 lbs.
URAD DAL...............................................3.95/5 lbs.
CHICK PEAS/CHANA...............................1.30/2 lbs.
RED CHORI..............................................1.50/2 lbs.

**MANGO PULP AND SLICES**
RATNA MANGO PULP.............1.99 can (limit 3 cans)
AMRUT PULP..............................................1.89 can
RATNA SLICES..................................2.25/each can

**FLOURS**
GOLDEN TEMPLE..................................5.95/22 lbs.
RICE FLOUR..........................................2.99/10 lbs.
BAJRI FLOUR..........................................1.59/2 lbs.
URAD FLOUR..........................................2.09/2 lbs.

**NUTS**
CASHEW NUTS.....................................12.99/4 lbs.
SALTED PISTACHIO.............................13.50/4 lbs.
PEANUTS..................................................2.25/2 lbs.

**PICKLES**
BEDEKAR BRAND PICKLES............................1.99 ea.
PATAK BRAND PICKLES.............................1.89 ea.
PRIYA BRAND PICKLES..............................1.99 ea.
PANCHRANGA PCKLE................................1.99 ea.

LONG GRAIN
RICE (103)
$5.99/25 LB. BAG

FRESH
VEGETABLES
AVAILABLE

**AMRUT CANNED VEGETABLES**
PATRA, UNDHIU,...............................................89 ea.
OTHER VEGETABLES...............................2.50/3 tins

**SPICES**
CLOVES.....................................................6.95/1 lb.
CINNAMON STICK (pieces).......................1.75/½ lb.
CARDOMON (Green)...............................3.75/3 oz.
CORIANDER POWDER...........................1.30/14 oz.
CUMIN SEED (Best)..................................2.50/1 lb.
DHANA JERA POWDER..........................1.75/14 oz.
CORIANDER SEED................................1.95/14 oz.
TURMERIC POWDER..................................1.99/lb.
NUTMEG WHOLE...................................1.00/10 pcs.

**MISCELLANEOUS**
CRACK WHEAT.........................................1.10/2 lbs.
POWA THICK/THIN...................................1.60/2 lbs.
LIJJAT PAPAD.............................................99 each
DHANA DAL ROASTED...............................2.25/1 lb.
FENNEL SEED.............................................1.50/1 lb.
CUSTARD POWDER.....................................1.10/pkt.
BOURNVITA.2.89 ea.
OVALTINE..................................................2.89 ea.
HORLICKS..................................................2.99 ea.
NIRAV TEA...................................................3.25/lb.
GITS GULAB JAMUN......................................1.09 ea.
GITS OTHER MIXES.........................................85 ea.
HANDI CHEF (all kinds)....................................99 ea.

**HOT MIX AND OTHER SNACKS FROM "DEEP FOODS" AVAILABLE**
**NOW AVAILABLE**
**SWEETS AND SNACKS FROM "SHAMIYANA"**

# VIDEO BONANZA

***★ NOW STARTING VIDEO MEMBERSHIP ★***
***Details at the store***
***★ Take any three movies on Friday and return on Sunday before 5 p.m. ★***
***PAY ONLY $5.00 FOR THREE MOVIES!!***

***NOTE: SOUTH INDIAN MOVIES RESTRICTED TO ONE MONTH OLD RELEASES.***
Sorry No Rainchecks. • All Items Subject to Stock. • Subject to Change Without Notice. • Not Responsible for Printing Errors.

YOUTH FORUM

## TELUGU JYOTHI'S 20 QUESTIONS

K.V.R

In this forum, every month some 20 interesting, intriguing and 'knowledge-improving' questions will be asked to match your wits and to refresh your memories, or to give more knowledge about the world.
Readers are requested to contribute to this forum

Editor.

1. Who designed " I love N.Y" and'I ♥ N.Y' ?
2. When did the AAA (American Automobile Association) start ?
3. Where is the biggest clock in the world ?
4. Which is the smallest mammal in the world ?
5. Which plant has the biggest flowers ?
6. Which is the largest land carnivore(animal)in the world ?
7. When do you think the first of 'human race' or first of the family of MOMINIDAE appear on earth and where ?
8. What are "Burma-Shave" advertisements ?
9. Who first flew over the North Pole ?
10. What is the code for (International)distress signal, before SOS was used ?
11. What is the only mobile national monument of USA ?
12. Who were the youngest and the oldest runners of the recent NY marathon 1984
13. What is the difference between 'thoroughbred' and 'purebred' ?
14. In September 1984, when President of Korea visited Japan, the Prime Ministe of Japan publicly apologised to Korea. Why ?
15. Who won New York marathon race six times ?
16. Russia and other Communist countries are called 'Iron Curtain'. Who coined it and why ?
17. What is "Prize Court"? Is it a court of Justice ?
18. Who is the only Andhra who won the Indian nation's highest Award,Bharatratn
19. Is there any independent "Hindu" State or Country in the world ?
20. Who was the previous owner of 'Air India' and 'Indian Airlines' ?

Answers on page no. 24,25

INVESTING IN STOCKS, BONDS & TAX SHELTERS

RAM KOLLURI

CERTIFIED FINANCIAL PLANNER

**CAN HELP YOU TO CONSTRUCT AND MANAGE AN INVESTMENT PORTFOLIO TO SUIT YOUR FINANCIAL OBJECTIVES.**

PLEASE CALL (609) 683-4488

KOLLURI FINANCIAL CONSULTANTS, INC.
234 NASSAU STREET, PRINCETON, NJ 08542.

## 1985 లో రాబోవు సాంస్కృతిక సభలు

TANA CULTURAL COMMITTE జూలై మొదటివారము నుండి మొట్టమొదటి సారిగా అమెరికా పర్యటన నిమిత్తం తెలుగు సంస్కృతికి ప్రతీకమైన **బుర్రకథ** దళమును ఆహ్వానించింది. మొదటి కార్యక్రమము 5వ తెలుగు సమ్మేళనమున ప్రదర్శించుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. ఈ దళము వివరములు:

1. **శ్రీ దూసి "బెనర్జీ (alias) కూర్మనాథరావు:** పెక్కు బుర్రకథలను, హరికథలను చెప్పారు. మధుర గాయకులు, పెక్కు బహుమతులను గ్రహించారు. సంగీత దర్శకులు కూడా.
2. **శ్రీ బండారు చిట్టిబాబు: (పార్వతీశ్వరరావు):** గాయకులు, సంగీతదర్శకులు, కళాప్రవీణ బిరుదాంకితులు
3. **శ్రీ. వి. రామారావు:** విద్వాంసులు, చక్కని గాయకులు
4. **కుమారి మండపాక శారద:** గాయని, పెక్కు బహుమతులు పొందారు. ఈ బుర్రకథ దళము తో పాటుగా జానపద గీతములు పాడుతారు.

వివరములకు ముమ్ముందు "తెలుగు జ్యోతులను" చూడండి.

**మే 25, 1985 న వాషింగ్టన్** కళాకారులచే **"శ్రీకృష్ణదేవరాయ విజయం"** అను నాటిక TFAS (**తెలుగు కళా సమితి**) తరఫున న్యూజెర్సీలో ప్రదర్శింపబడనున్నది. వివరములకు: మే "తెలుగు జ్యోతి" సంచిక లేక డా. రామకృష్ణ జొన్నాద: (201) 267-1764 గారిని పిలవండి.

## పద్మశ్రీ భానుమతీ రామకృష్ణ గారి అమెరికా పర్యటన

ప్రఖ్యాత గాయని, నర్తకి, సినీతార, దర్శకురాలు, సంగీత దర్శకురాలు, కవయిత్రి, రచయిత్రి **పద్మశ్రీ డా. (శ్రీమతి) భానుమతీ రామకృష్ణ** గారు **ఏప్రిల్ 85 రెండవ భాగమున** అమెరికా పర్యటించనున్నారు. తెలుగు కళా సమితి, ఆమె గౌరవార్థము **ఏప్రిల్ 20, లేక ఏప్రిల్ 27వ** గాని **ఒక కార్యక్రమమును** ఏర్పాటు చేయనున్నది. వివరములకు డా. కే.వి. రావు (718)886-4647 గారిని సంప్రదించండి. ఈ సందర్భములో ఆమె పలువురి తెలుగువారిని, యితరులను కలుసుకొనుటకు, కొన్ని పాటలను పాడుటకు అంగీకరించినది. గత నలుబది సంవత్సరములుగా తెలుగు ప్రజానీకమును తన వైవిధ్య కళలలోనూ, ప్రతిభలోనూ ఆకట్టుకున్న ఈ మహామనీషి మన మధ్యకు విచ్చేయుటం మన అదృష్టం. వ్యవధి తక్కువయిన కారణంగా యింకా స్థల నిర్ణయము కాలేదు. మీ పరిచయస్థులకు ఈ విషయము తెలియజేయండి. వివరములకు రావుగారిని పిలవండి.

**1984 మదరాసులోని రాజాలక్ష్మి ఫౌండేషన్** బహుమతి గ్రహీత, బహుముఖ ప్రజ్ఞాశాలి, మధుర గాయని, **శ్రీమతి టంగుటూరి సూర్యకుమారి** గారు **జూలై 5, 1985** న LOS ANGELES లో జరుగబోవు **5వ ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళనమున**, న్యూయార్కులోని DR. K. V. Rao - DR. JYothi Rao $1500 అవార్డు స్వీకరించనున్నారు. ఆ సందర్భములో ఆమె అమెరికా పర్యటిస్తారు. జూలై/ఆగష్టు, 1985, ఆ సమయములోనే పర్యటించనున్న **బుర్రకథ** దళముతో కలిపి ఆమె గౌరవార్థము కార్యక్రమమును తెలుగు కళా సమితి ఏర్పాటు చేయబోతున్నది. వివరములకు తెలుగు జ్యోతిని, డా. కే. వి. రావు (718) 886-4647 గారిని సంప్రదించండి.


• 3 LOCATIONS • CALL FOR HOURS

**AMERICA INDIA TRADERS** INC.
INDIAN GROCERIES

ISELIN
**HOURS**
MON.-FRI. . 3:30-8
SATURDAY . . 11-5
SUNDAY . . . . 11-5

**WE CARRY SHAMIANA SWEETS FOR PARTIES!**

Sign Of AIT Quality Products

**NEWARK**
799 SANFORD AVE.
NEWARK, N.J. 07106
**(201) 374-7878**

**NEW YORK**
139 DIVISION ST.
OFF CANAL STREET
NEW YORK, N.Y. 10002
**(212) 349-6378**

**ISELIN**
1355 OKATREE RD.
ISELIN, N.J. 08830
**(201) 283-2142**

038450285



కుమారి శోభానాయుడు
MISS SOBHA NAIDU

## ఉత్తర అమెరికా తెలుగులకు, కళారాధకులకు మరొక సదవకాశము కూచిపూడి నృత్యములు - కుమారి శోభానాయుడు బృందంచే

తెలుగు జాతి మనది అని చెప్పుకోదగ్గ జీవకళ కూచిపూడి నృత్యములు. గత సంవత్సరం ఆచార్య శ్రీ వెంపటి చిన్నసత్యం సుశిక్షణలో ప్రదర్శింపబడ్డ నృత్యనాటికలు బహుళ జనాదరణ పొందినవి. అమెరికాలో పలుచోట్ల విజయవంతముగా ప్రదర్శింపబడ్డ యీ నృత్య నాటికలవల్ల కూచిపూడి నాట్యకళ కొక ప్రత్యేకత, గుర్తింపు ఏర్పడ్డది. ఈ అపూర్వ కళను పునరుద్ధీకరించడానికి నడుం కట్టి ఆచార్యులు ఈ నృత్యవ్యాప్తికై ఎంతోమంది విద్యార్థులకు శిక్షణ యిచ్చారు. ఆయన శిష్యురాండ్రలో కుమారి శోభానాయుడు, పది సంవత్సరముల పాటు అత్యంత శ్రద్ధతో యీ విద్య నభ్యసించి, సత్యభామగా, పద్మావతిగా, చండాలికగా ప్రేక్షకుల మన్ననలు గొన్న విదుషీమణి, "నృత్య చూడామణి".

కొన్ని వత్సరములుగా హైదరాబాదులో కూచిపూడి ఆర్ట్ అకాడెమీ స్థాపించి, పెక్కు విద్యార్థులకు తర్ఫీదునిస్తూ, దేశవిదేశములలో ప్రదర్శనలనిస్తూ, శ్రీ వెంపటి చిన్నసత్యం ఆశయములకు రూపమిస్తున్న ప్రతిభావంతురాలు శోభ. ఆమె తన బృందంతో, గాయనీ గాయకులతో మే 17, 1985 నుండి జూలై 7, 1985 వరకు అమెరికా పర్యటిస్తున్నారు. మనకు మనకళ నాదరించుటకు మరొక అవకాశము లభిస్తున్నది. ఈ బృంద కార్యక్రమములను విజయవంత మొనరించుటలో మనందరి సహకారం ముఖ్యం. మీ మీ ప్రదేశములలో ఈ కార్యక్రమములకు బహుళ ప్రచారము గావించండి. అమెరికన్ దేశీయులకు మన కళోన్నతిని చూపి చెప్పండి. భారత సంస్కృతీ స్వభావములను అవగాహన చేసుకొనుటకు అవకాశము కలిగించండి. ...... —కి.ర.—

MAY 17, 85 ... BOSTON, MA; 18 - NEWYORK, NY; 19 - PHILADELPHIA, PA; 24 - WASHINGTON, DC;
25, - PITTSBURGH, PA; 26 - CLEVELAND, OH; 27 - DETROIT, MI; 31 - COLUMBUS, OH;
JUNE 1, 85 .. ST. LOUIS, MO; 2 - MEMPHIS, TN; 5 - NASHVILLE, TN; 7 - HUNTSVILLE, AL;
8 - ATLANTA, GA; 9 - DALLAS, ; 12 - TEMPLE, TX; 14 - SAN ANTONIO, TX; 15 - HOUSTON, TX;
16 - SAN FRANCISCO, CA; 20 - MILWAUKEE, WI; 22 - DUBUQUE, IO; 23 - CHICAGO, IL;
28 - TAMPA, FL; 29 - MIAMI, FL; 30 - DENVER, CO; JULY 3 - SALT LAKE CITY, UT;
4 - KANSAS CITY, MO; 5 - LOS ANGELES, CA; 7 - SOMERSET, NJ.

FOR INFORMATION: DR. N. G. NUNNA - (412) 283-3737; DR. K. V. RAO (718) 886-4647
MR. RAMA K. CHALIKONDA - (201) 873-2420


# CORAL & JADE NOVELTY

**80-35, 159TH STREET, JAMAICA, N.Y. 11432**

CORAL, JADE, OPAL, AMETHYST, MALACHITE, TURQUOISE, GOLDSTONE, TIGEREYE, GARNET, HEMATITE, CRYSTALS & JAPANESE PEARLS

FASHION JEWELRY SETS IN CUBIC ZIRCONIA
CORAL ROSE & JADE LEAVES
MANY MORE COMBINATIONS

**GOLD BANGLES**

FREE COLORED BROCHURES: Send stamped & self addressed No. 10 envelope (39ct. stamp)

FOR MAIL ORDERS CALL OR WRITE TO:
SHANTA BHAT (718) 591 5154

# వ్యాపారం - శ్రీమతి వాణీ రంగారావు

**కడుపులో నొప్పి-నొప్పి-నొప్పి-ఈ నొప్పి ప్రాణాలు తీస్తోంది మీనాక్షిని. మీనాక్షి ఒక్కతే ఉంది ఇంట్లో. ఆస్పత్రికి వెళ్ళే ఓపికగానీ తోడుగానీ, లేదు.**

ఒక్కతే ఆ మూడు గదుల ఇంట్లో మధ్యగదిలో మంచంమీద పడి కొట్టుకుంటోంది ఏడవడానిక్కూడా శక్తిలేదు. అక్కడికీ తెలిసిన మాత్రలు అలమారులో వెతికి తీసి వేసుకుంది. తగ్గినట్టే తగ్గి ఎక్కువైపోతోంది. మంచంమీద దుప్పటి అంతా ఉండ చుట్టుకుపోయింది.

మళ్ళీ కష్టపడి లేచి అరపురలో బిళ్ళలు తీసి రెండు వేసుకుంది. ఒక్కరవ్వ తగ్గిందనిపించాక మళ్ళీ వస్తే తట్టుకోలేనేమోననిపించి నెమ్మదిగా లేచి చీర మార్చుకుని తలుపులు తాళాలు వేసి దగ్గరనున్న పాతిక రూపాయలు పర్సులో వేసుకుని రిక్షా ఎక్కింది.

ఆ దగ్గరలోనే మూడంతస్తుల బిల్డింగ్‌కి వైద్యశాల అని బోర్డు చూసినట్లు గుర్తు తనకి. ఆ బోర్డు ప్రక్కన మరో బోర్డుమీద ఎనిమిది పేర్లు—వాటి పక్కన పేర్లకు మించిన పొడుగాటి డిగ్రీలు. చాలారోజుల నాడు ఆ బోర్డు చూసి తనూ, శంకరం నవ్వుకున్నారు. అది గుర్తొచ్చింది.

రిక్షా అక్కడ దిగింది. లోపలికెళ్ళగానే విశాలమైన వరండా. అందులో బెంచీలు. ఎటూకాని వేళ ఒకరిద్దరు మాత్రమే వున్నారు తనూ వెళ్ళి కూచుంది. బ్లూ అంచు తెల్లచీర కట్టుకున్న పెద్ద ఆయాలా వుంది. దగ్గరకి వచ్చి— "ఏమ్మా! ఏం కావాలి!" అంది.

"డాక్టరుగారు!" అంది మీనాక్షి.

"ఏ డాక్టరుగారు? ఇదివరకు వచ్చారా మీరు,"

"లేదండి రాలేదు. పొద్దుటనించి కడుపులోనొప్పి. చూపించుకుందామనివచ్చాను" అంది మీనాక్షి.

"కడుపులో నొప్పా! వేళగాని వేళ రాక పోతే పొద్దునే రాకూడదూ!"

రెండు మూడు టాబ్లెట్లు వేసుకున్నానండి తగ్గుతుందేమోనని"

"స్లెండి రండి. డ్యూటీ డాక్టరుగారు ఉన్నారు.

మీనాక్షి ఆమెను అనుసరించింది. మళ్ళీ కడుపులో సన్నగా తెరలు తెరలుగా నొప్పి. ఆ నొప్పి వస్తుందంటేనే గుండెలు దడదడలాడుతున్నాయి. డాక్టరుగారి రూములోకి తీసికెళ్ళి కూర్చోబెట్టింది ఆయా. పేషెంట్లు ఎవ్వరూ లేనందువల్లనేమో డ్యూటీ డాక్టరు పర్సనల్ రూమ్‌లో నిద్రపోతున్నట్లుంది. ఆయా వెళ్ళి తీసింది. సన్నగా- పొట్టిగా ఇంటర్మీడియెట్ చదువుతున్న పిల్లల్లే వుందనుకుంది మీనాక్షి. అంతచిన్న వయసులో డాక్టరు అయిందని ముచ్చటేసింది కూడా.

ఆ అమ్మాయిని చూసిన ఒక్కక్షణంలో ఎన్ని ఆలోచనలో. తనకీ ఇంటర్‌లో 70% వచ్చాయి మార్కులు. ఎంట్రెన్స్‌కి వాళ్ళ దగ్గిరా వీళ్ళ దగ్గిరా బిట్ పేపర్స్ తెచ్చుకుని చదివింది కూడా

అగ్రకులంలో పుట్టడం- నాన్న చేసే గుమాస్తా గిరికి తనని అయిదేళ్ళు చదివించే ఓపికలేకపోవడం -ప్చ్-ప్రభుత్వం అప్పు కూడా ఇస్తుందట. అయినా ఆ అప్పుకోసం ఎన్ని తిప్పలు పడాలో-డాక్టరు అవ్వాలంటే ఎన్ని గండాలు దాటాలి!"

"చీటీ తీసుకోమా! అయిదు రూపాయలు యివ్వు!" అంది ఆయా!

సంతోషపడింది మీనాక్షి. అయిదురూపాయలు ఫీజయితే ఏ పది రూపాయలకో మందులు రాస్తారు. మిగతా పదితో ఆయన క్యాంపునుంచి వచ్చేదాకా గడపొచ్చుననుకుంది.

చీటీమీద నంబరు, పేరూ రాసింది ఆయా. "ఈ చీటీ సంవత్సరంవరకు పనికొస్తుంది" అంది ఆయా.

"లోపల బల్లమీద పడుకోబెట్టు" డాక్టరమ్మ.

లోపల బల్లమీద పడుకొంది మీనాక్షి. పెళ్ళయి రెండో ఏడు. తన వయస్సు యిరవై. ఇంతవరకు యిలా ఆస్పత్రి బల్ల మీద పడుకొనే అవసరం రాలేదు. భయం భయంగా పడుకుంది.

పై పొట్ట నొక్కి చూసింది. నొప్పి ఎక్కడని అడిగింది. ఎక్కడ నొప్పో సరిగా చెప్పలేకపోయింది మీనాక్షి. పొత్తి కడుపు నొక్కి చూసింది. ఇప్పుడూ చెప్ప లేక పోయింది మీనాక్షి. వాష్ బేసిన్ దగ్గర కెళ్ళి చేతులు వాష్ చేసుకుని గ్లవ్స్ వేసుకుంది. అక్కడి ఓ స్టాండ్ మీద ఇరవై జతల గ్లవ్స్ - తెల్లని టర్కీ నేప్కిన్స్ వున్నాయి. డెటాల్ వాసన స్పిరిట్ వాసన- ఆస్పత్రి వాతావరణం చాలా శుభ్రంగా వుంది.

'అమ్మ ఎవరింటికేనా వెళ్ళొస్తే 'అద్దంలా మెరిసిపోతోందే నేల. పాలు ఒలకబోస్తే ఎత్తుకోవచ్చు' అనేది.

మూడు గదుల ఇంట్లో నానమ్మ. తాతయ్య అమ్మ. నాన్న. పిల్లలు నలుగురు. నేలంతా నాపబండలు అక్కడక్కడా జాయింట్లు సిమెంటు ఊడిపోయి ఇసక బయటకొచ్చి కాళ్ళకింద గరగరా అంటూ పాలుకాదుగదా నూనె ఒలికినా ఎత్తుకోడానికి వీల్లేకుండా-చిరాగ్గా-ఊడ్చిన వాళ్ళు ఊడ్చినట్లే వుండేవాళ్ళు—. మీనాక్షికి చిన్నప్పట్నించీ ఆలోచించడం అలవాటు.

గ్లవ్స్ తొడుక్కుని వచ్చింది డాక్టరమ్మ "లోపల పరీక్ష చెయ్యాలమ్మా సరిగా పడుకో" అంది అరుణ.

పి. వి. చేయడానికి అనువుగా పడుకో బెట్టింది మీనాక్షిని ఆయా. లోపల పరీక్ష చేసింది డాక్టరమ్మ.

కాపురమైతే చేస్తోంది. భర్తనైతే చేరనిస్తోందిగానీ పరాయి మనిషి ముందు ముడుచుకుపోయింది మీనాక్షి. గాభరాగా ఉంది.

"భయంలేదమ్మా! ఉండు. సరిగ్గా పరీక్ష చెయ్యద్దా!" అంటూ నిదానంగా పరీక్షచేసింది డాక్టరమ్మ.


## SAVE TAXES

CONSULT

**DAMA VENKAIAH**

FOR

- Tax Planning
- Accounting Services
- Tax Preparation
- Audit Representation
- IRA/KEOGH Plans
- Personal Financial Planning
- Deferred Annuities
- Tax Advantaged Investments
- Income Splitting Devices
- Estate Tax Planning

**FINANCIAL SERVICES**

**(212) 359-7384**

(212) 762-7173

018481284

LOW COST QUALITY TERM PLANS

$100,000 INSURANCE

| MALE AGE | NO CASH TERM | LEVEL PREMIUM CASH VALUE TERM Premium | Age 65 CASH |
|---|---|---|---|
| 25 | 121 | 443 | 161,000 |
| 30 | 124 | 513 | 105,000 |
| 35 | 129 | 649 | 75,000 |
| 40 | 164 | 992 | 72,000 |
| 45 | 245 | 1371 | 57,000 |

NO COST PERMANENT INSURANCE

*Pay only 7/8 years
*Have full protection all along
*Get 3 to 4 times money back at 65
*Annual Premium $942 and up.

call DAMA VENKAIAH, (718) 762-7173
(718) 961-3654

NORTHWESTERN MUTUAL LIFE
QUIET COMPANY, MILWAUKEE, WISCONSIN

## వ్యాపారం

'ఇంత చిన్నపిల్ల - ఈ పిల్లకి సిగ్గనిపించదూ!' అనుకుంది మీనాక్షి.

కళ్ళూ-నాలిక కూడా పరీక్ష చేసింది డాక్టరమ్మ కార్డుమీద ఏదో రాసింది- "నాలిగింటికి పెద్దడాక్టరుగారు వస్తారు. ఈలోపుగా ఇంజక్షను ఇస్తాను. నిద్రపడుతుంది" అంది డాక్టరమ్మ.

నరానికి ఇంజక్షనిచ్చింది.

"బయట బల్లమీద పడుకోమ్మా!" అంది.

మీనాక్షి నెమ్మదిగా నడిచి బయట బల్లమీద ఒరిగింది. మెలకువ వచ్చేసరికి చుట్టూ బల్లనిండా మనుషులు కూర్చుని ఉన్నారు. తెల్లని చీరలలో నర్సులు కాబోలు అటూ ఇటూ తిరుగుతున్నారు.

గోడగడియారం నాలుగు గంటలుకొట్టింది. సరిగ్గా బయట తెల్లఫియట్ ఆగింది. అందులోంచి జానెడు వెడల్పు జరీ అంచు గద్వాల్ చీర కట్టుకున్నావిడ హుందాగా దిగింది. పెద్దచుట్ట చుట్టుకుని దానిమీద పూలు పెట్టుకుంది. మీనాక్షికి జమీందారిణి వేషంలో ఎస్. వరలక్ష్మి గుర్తొచ్చింది.

ఆఫీసు రూమ్‌లోకి వెళ్ళినావిడను చూసి 'ఓహో! డాక్టరన్నమాట' అనుకుంది మీనాక్షి.

ఆవిడ లోపలికెళ్ళిన అయిదు నిముషాలకి నర్సొచ్చి మీనాక్షిని లోపలికి పిలిచింది. లోపల పెద్ద డాక్టరమ్మ దగ్గర బుల్లి డాక్టరమ్మ, ఇందాక ఆయా తన దగ్గర నిలబడ్డట్టు నిలబడి ఉంది.

మళ్ళీ పిల్ల డాక్టరు చేసిన పరీక్షలన్నీ చేసిందావిడ. ఇంకొంచెం ఎక్కువ సేపు పట్టింది. బి పి. టెంపరేచర్ కూడ చూసింది.

"ఏమ్మా! ఎన్నాళ్ళనించి ఈ నొప్పి నీకు?"

"ఈ రోజే ఎక్కువగా వుందమ్మా! అప్పుడప్పుడు వచ్చినా ఇంత తీవ్రంగా రాదు" అంది మీనాక్షి.

"ముందు రక్తం, యూరిన్, మోషన్ రీక్షలు చేయించండి. తర్వాత మందులు అవీ రాసిస్తాను. టెంపరరీగా తగ్గడానికి ఇంజక్షను ఇస్తాను" అంది డాక్టరమ్మ.

"అలాగేనండి" మీనాక్షికి ఈ పరీక్షలవీ అన్నాక ఇదేదో గొప్ప జబ్బేమోనని గుండెల్లో రాయి పడింది.

ఓ చీటి మీద ఈ పరీక్షల తాలూకు వివరాలు రాసిచ్చింది డాక్టరమ్మ. మరో ఇంజక్షను చేసింది జబ్బుకు.

"వీలైతే ఈ పూటే పరీక్షలు చేయించెయ్యండి. ఆలస్యం చెయ్యద్దు" అని కూడ హెచ్చరించిందావిడ.

అలాగేనని తలూపుతూ లేచి బయటకొచ్చింది.

బయట నర్సు "రెండు ఇంజక్షన్లకు ఆరు రూపాయలు ఇవ్వండమ్మా" అంది

ఆరు రూపాయలు తీసిచ్చింది మీనాక్షి.

"ప్రక్కనే రక్త పరీక్ష చేస్తారు." అంది నర్సు.

రోడ్డుమీదకొచ్చి ఆస్పత్రి కుడిప్రక్క ఉన్న క్లినికల్‌లో లాబొరేటరీలో అడుగు పెటింది అనాలోచితంగా. అక్కడో బోయ్ చీటీ తీసికొని యూరిన్, రక్తం తీసికొని, 'మోషన్ రేపొద్దున్న తెండమ్మా! రేపు సాయంత్రానికికల్లా అన్ని రిపోర్టులు ఇచ్చేస్తాము' అన్నాడు అతను.

"ఎంతవుతుందండి?"

"పాతిక రూపాయలు."

మీనాక్షి దగ్గర ఇంకా పద్నాలుగు రూపాయలే వున్నాయి. అలాగేనని చెప్పి యింటి వైపు నడిచింది. రిక్షాకి కూడా డబ్బు ఖర్చు పెట్టబుద్ధి కాలేదు ఇంటికొచ్చిందన్న మాటేగాని మనస్సు మనస్సులో లేకుండా పోయింది. ఏ ఆలోచనా లేదు మెదడులో — తన కొచ్చిన జబ్బు మీద తప్ప. దిగులు పట్టుకుంది.

'ఎంత జబ్బు కాకపోతే ఇన్ని పరీక్షలు? బోలెడంత ఖర్చయిపోయింది. ఎక్కడ్నించి తేవాలో! ఈయన కూడా లేరు ఊళ్ళో- క్యాంపు నుంచి ఎప్పుడొస్తారో ఏమో' అనుకుంటూ మధ్యాహ్నం మిగిలిన మజ్జిగ తాగి పడుకుంది.

కంటిమీద కునుకు రావటంలేదు. ఒక్కసారిగా దుఃఖం వస్తోంది.

తెల్లవారుజామున వచ్చాడు శంకరం. క్యాంపులో సడన్‌గా ప్రోగ్రాం మార్చుకున్న ఆఫీసర్‌తో పాటు వెనక్కొచ్చేశాడు.

మీనాక్షి ప్రాణం లేచొచ్చింది. పెనిమిటిని చూసి బావురుమంది. కంగారుపడిపోయాడు శంకరం. విషయమంతా విన్నాక భయమేసింది.

ఎనిమిదింటికల్లా మోషన్ టెస్ట్‌కిచ్చి ఆస్పత్రికెళ్ళారు. శంకరానికి పాతికేళ్ళుంటాయి. ఒంటరికాపురం. అన్నిటికీ ఖంగారు, భయం.

నిన్న మీనాక్షిని చూసిన డాక్టరమ్మ మళ్ళీ నాలుగింటికిగాని రాదట. 'సాయంత్రం రిపోర్టులు కూడా తీసుకురండి.' ఆవిడ నాలుగింటికి వస్తారని చెప్పింది నర్సు.

నాలుగింటి దాకా టెన్షన్. సరిగ్గా భోజనాలు కూడా చెయ్యలేకపోయారు. సరిగ్గా పావుతక్కువ నాలుగింటికి బయలుదేరి ఆస్పత్రికి చేరుకున్నారు.

ఎస్. వరలక్ష్మి మార్కు డాక్టరమ్మ తాపీగా అయిదింటికి వచ్చింది. మొదటి కేసంటే మీనాక్షి

రిపోర్టులన్నీ చూసి-మళ్ళీ లోపల అంతా పరీక్ష చేసి నిదానంగా "ఆపరేషన్ చెయ్యాల్సొస్తుంది" అంది.

అదిరిపడ్డాడు శంకరం

"ఏం లేదు గర్భ సంచి కొంచెం ప్రక్కకు తొలగినట్టుంది. చిన్నాపరేషను చేస్తే పోతుంది" అంది.

"ఎప్పుడు చేస్తానంటారు?" అన్నాడు శంకరం.

"ఎప్పుడైనా పరవాలేదు."

"మావాళ్ళకి రాసి ఎవరినైనా పిలిపించుకోవాలిగదండి."

"మీ యిష్టం. ఏదైనా రెండు మూడు రోజుల్లోపల చేస్తే మంచిది" అందావిడ.

"రేపొద్దున వస్తామమ్మా అయితే" అంది మీనాక్షి– ఎప్పుడీ ఆందోళన నించి బయటపడదమా అనే ఆత్రుత యిద్దరికీ వుంది.

రేపు సాయంత్రం నాలుగున్నరకి ఆపరేషను చేస్తాను" అంది డాక్టరమ్మ.

"అలాగేనండి"– శంకరం, మీనాక్షి లేచారు.

బుల్లి డాక్టరమ్మను పిలిచి, "మిస్ రమా! రేపు నాలుగ్గంటలకి ఈ అమ్మాయికి డి అంట్ సి. బి రెడీ" అని చెప్పి "నువ్వు రేపొద్దున కాఫీ తప్ప ఏం తీసుకోకు. తొమ్మిదింటికల్లా వచ్చి ఆస్పత్రిలో జాయినవ్వు" అంది మీనాక్షితో.

శంకరం ఆ రాత్రి నాలుగు బజారుల అవతల వున్న వాళ్ళక్కయ్యకు విషయం చెప్పి మర్నాడు పొద్దున రమ్మన్నాడు.

మీనాక్షిని మర్నాడు ప్రొద్దున ఆస్పత్రిలో చేర్చారు ఆ సాయంత్రం అయిదింటికల్లా ఆపరేషను అయిపోయింది. ఆపరేషను టేబిల్ దగ్గర అసిస్ట్ చేసిన మిస్ రమాదేవికి అసలా గర్భసంచిలో ఆపరేషను చెయ్యాల్సినంత అవసరమేమిటో అర్థంకాలేదు. డి అండ్ సి చెయ్యాలని పెద్ద డాక్టరమ్మ చెప్పినపుడే రమకి ఆ సందేహం వచ్చింది. ఉండబట్టలేక ఆపరేషన్ అయ్యాక చేతులు వాష్ చేసుకుంటున్న డాక్టరమ్మగారిని అడిగేసింది.

డాక్టరమ్మగారు 'వెర్రిదానా' అన్నట్టు ఓ చూపు చూసి "స్టిల్ యూ ఆర్ ఏ బిగినర్!" అంది.

'అవును. నేను నేర్చుకోవాలసింది చాలా వుంది' అనుకుంది రమ.

మర్నాడు ప్రొద్దున్నే ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేశారు మీనాక్షిని.

మందుల షాపులో బిల్లు– డాక్టరమ్మగారి బిల్లు – నర్సులకి– ఆయాలకి అన్నీ ఇచ్చుకుని బయటపడ్డారు శంకరం- మీనాక్షి.

"మీనాక్షీ! మెళ్ళో గొలుసేది?" అని అడిగిన ఆడపడుచుకి ఏం చెప్పాలో అర్థంగాక తెల్లమొగం వేసింది మీనాక్షి.

"తెగిపోతే బాగుచెయ్యడానికి యిచ్చాను అక్కయ్యా!" అన్నాడు శంకరం-మధ్యతరగతి మందహాసం ఒకటి చేస్తూ.

ఆ రోజు రాత్రి డాక్టరమ్మ గారింట్లో లెక్కలు చూసుకుంటున్నారు. మందుల కొట్లోంచి డాక్టరమ్మ గారి అన్న కొడుకూ, క్లినికల్ లాబొరేటరీనించి ఆడపడుచు కొడుకూ లెక్కలు తెచ్చి అప్పచెప్తున్నారు.

ఆ బిల్లుల్లో మీనాక్షి రక్తపరీక్షబిల్లు, శంకరం మందులు కొన్న బిల్లు కూడా వున్నాయి. ఆస్పత్రి లెక్కలో ఓ రోజు రూమ్ అద్దె, బెడ్ ఛార్జీలు మీనాక్షి పేరన వున్నాయి. ఏ లెక్కకూ రాని డాక్టరమ్మగారి ఫీజు ఆవిడ మెదడులో మీనాక్షి పేరన వుంది. అయిదు రూపాయలచీటీ రిజిస్టరులో ఇక శాశ్వతంగా మీనాక్షి పేరు వుంటుంది.

డాక్టరమ్మ రమాదేవి అడిగిన ప్రశ్న గుర్తొచ్చి నవ్వుకుంది.





# You have a friend



## FOR YOUR EVERY BANKING NEED

### SERVICES OFFERED

INTERNATIONAL BANKING
LETTERS OF CREDIT
COLLECTIONS
FOREIGN EXCHANGE

DEPOSIT ACCOUNTS
CHECKING ACCOUNTS
– Regular
– Business
– Money Market Account
INVESTMENT ACCOUNTS
– Money Market Certificates
– Certificate of Deposit

LOANS
Lines of Credit for
– Individuals
– Business
OTHER SERVICES
– Remittances/fund transfers by drafts, mail transfers and wire transfers

## STATE BANK OF INDIA

NEW YORK BRANCH
460 PARK AVENUE
NEW YORK, NY 10022
PHONE: (212) 371-5600

FLUSHING BRANCH
42-08 MAIN STREET
FLUSHING, NY 11355
PHONE: (212) 445-3900

MEMBER F.D.I.C.

* OUR SPECIALITY – BANKING BY MAIL *

(212) 565-6516

OPEN 7 DAYS

# ALI APPLIANCES, INC.

T.V.'S • MAJOR APPLIANCES ETC.
(110-220 VOLTS)
RETAIL • WHOLESALE • EXPORT
MAIL ORDER

MAIL ORDERS EXUCETED PROMPTLY

BIGGEST EXPORTER OF 220V APPLIANCES TO INDIA

35-62 73RD ST.
JACKSON HEIGHTS, NY 11372

## YOUTH FORUM

Answer to Telugu Jyothi's Question of the Month : Page 25, March 85 issue.

Q : A cook wnated to measure four ounces of syrup from a big jug of syrup. He had only a 5 ounce and 3 ounce measures. How can he measure exactly 4 ounces of syrup ?

A : First he measures 3 ounces of syrup and pours the same into the 5 ounces measure. He takes again 3 ounces of syrup and pours the same into 5 ounce measure to the brim. That means he poured only 2 ounces now and one ounce is still remaining in the 3 ounces measure. Next the cook empties the now full 5 ounce measure into the original container and keeps that empty. Now he pours the one ounce of syrup that is remaining in the 3 ounce measure into the 5 ounce measure. Then he takes again 3 ounces of syrup and then pours the same into the 5 ounces measure, which now contains one plus three ounces !

................................................................................

### PROBLEM OF THE MONTH

The vowel 'a' is very commonly used alphabet.
Now, start counting from one (like, two, three, four, five, six etc).
How high you will have to count before you reach a number which has an 'a' in it ?

Answer in next month's issue.

[your contributions to this feature are welcome]

---

4811 Stelton Rd.
South Plainfield
N.J. 07080

(201) 753-0620

TAJ MAHAL BOUTIQUE & SUPER MARKET

* Full line of Indo-Pak Groceries
* Spices, Nuts, Sarees
* Appliances 110v & 220V and Accessories
* Fresh Vegetables Every Week
* Audio & Video Cassettes
* 2000 Movies in VHS Video in Hindi, Tamil, Telugu, Malayalam, Punjabi, Pakistani and also English.

**VISIT US AND TRY OUR SERVICES**

Store Hrs: Tuesday thru Saturday 11 A.M. to 8.30 P.M.
Sunday 11 A.M. to 7.30 P.M.
Monday Closed.

[We accept Mail Orders by UPS or COD]

# సుజాత — లల్లాదేవి

**అర్జున తమాల వనచూత వృక్షాలమీదుగా నీరెండ పరుచుకుంటోంది. ఉరువేలారణ్యంలో ఎక్కడ చూచినా శాఖోపశాఖలుగా విస్తరించిన మహావృక్షాలే కన్పిస్తున్నాయి.**

ఒక వంక నైరంజరా నదీ జలాలు గలగల పారుతున్నాయి. రవి కాంతులు జలతరంగాల మీద తాకినంతనే తళతళిస్తున్నాయి.

ఆ అందచందాలకు అబ్బురపడిపోతూ ముందుకు పోతోంది సుజాత.

ఆమె ప్రక్కనే పూర్ణకూడ బరువుగా అడుగులు వేస్తోంది. పరిచారిక అయిన పూర్ణ ఒక పూర్ణ సువర్ణపాత్రను శిరసున ఉంచి తీసుకొస్తోంది.

దాని నిండా మధురమై చవులూరిస్తున్న పాయసం నిండి ఉంది. దాని బరువుకు పూర్ణ మెడలు కుంచించుకుపోతున్నాయి.

నైరంజరా నదీ జలాలమీదుగా తేలి వచ్చిన శీతల సమీరాలు ఆమెను రవంత ఓదార్చుతున్నాయి అయినా ఆయాసపడిపోతోంది.

"అమ్మగారూ! ఆ సన్యాసి ఎవరో కాని ఈ బరువు నా నెత్తికి ఎత్తించాడు. బ్రతికి ఉంటే చాలుననిపిస్తోంది తల్లీ! ఇంక ఈ సువర్ణ భాండాన్ని మోయటం నా వల్లన అయేపని కాదు" అంటూ నిలచిన చోటునే కూలబడిపోయేందుకు సంసిద్ధురాలు అయింది పూర్ణ.

పరిచారిక అవస్థ గమనించిన సుజాతకు నవ్వాగలేదు. పద్మరాగ వర్ణాలను పొదుపుకున్న పల్లవాధరాలు అల్లనల్లన విచ్చుకున్నాయి.

పద్మరాగం పెదవుల మాటునించి వజ్రకాంతులు వెదజల్లుతున్న పలువరుస తళతళించింది.మందహాసం తాలూకు రుచిరమయిన కాంతులు ప్రక్కనున్న పూర్ణకే అసూయను కల్గించినాయి.

కంఠస్వరం నైరంజరా నదీ జలాలు గుండ్రాళ్ళపై ఎగసి పడుతున్న వేళ వినిపించే జలతరంగిణిలా వినదిస్తోంది. మాటలు మధురసాలయినాయి.

"పూర్ణా! దైవకార్యంలో అంతటి అలసత్వం పనికిరాదు. నా తండ్రి మాగధేయుల ప్రతినిధికదా! వారికి పరిణయకునివంటి వారు.

ధర్మ మహామాత్యుడు!!

వారిచ్చిన ఆజ్ఞ తనయగా కాకున్నా తప్పక శిరసువంచిఅనుసరించాలి.అయినా ఈ తూర్పుదేశాల వారింటి ఆడపడుచులకు ఇటువంటి యాత్రలు సాంప్రదాయికంగా వస్తూనే వున్నాయి.

కన్యకామణులు మంచివాడయిన భర్తను కోరుకుంటారు. ధీరుడు.ఉదాత్తుడు యోగ్యుడు అయిన పురుషుడు తనవాడు కావాలని వృక్షాలను ఆశ్రయించి ఉండే యక్షులను పూజించి వరాలు పొందుతారు.

ఇది మన దేశాల కన్యలకు సాంప్రదాయికంగా వొస్తున్న విశ్వాసం.

మొన్నటికి మొన్న ఏమి జరిగిందో నీవు చూచినావుకదా! ఒక సన్యాసి నా తండ్రి దగ్గరకు వచ్చి పూజలందుకున్నాడు. తనూభవ అయిన నా గురించి, నా భవితవ్యం గురించి కలలు కంటున్న నా తండ్రికి ఆనందమయింది.

ఆ పూటకు అతిధిగా వచ్చిన సన్యాసికి నాచేత సపర్యలు చేయించినారు. ఆతడు నాపై అనుగ్రహించినాడు. "నైరంజరా నదీ తీరాన సాలవనాలు ఉరువేలారణ్యానికే అందాన్ని తెచ్చిపెట్టినాయి ఆ దాపుల ఉన్న శమీవృక్షం మీద యక్షులు ఆవాసముంటున్నారు. అచట అలికి రంగవల్లులు అల్లి. పాయసాన్ని నివేదనగా సమర్పించుకో! యక్షుల అనుగ్రహం నీకు లభిస్తుంది. ఉత్తముడయిన పురుషుడు నీ బ్రతుకులో భాగస్వామి అవుతాడు"ని ఆశీర్వదించినా డతడు. అందుకు కదా బయలుదేరినాము.

మార్గ మధ్యంలో నీవు అలసత్వాన్ని పొందినదికాక ఆ సన్యాసిపట్ల అనరాని మాటలంటున్నావు. పాయసం నింపిన సువర్ణపాత్ర నీకు భారమనిపిస్తే నాకివ్వు. ఆ భారాన్ని నేను వహిస్తాను" అన్నది సుజాత.

ఆ మాటలు విన్న తరువాత పరిచారిక అయిన పూర్ణ రవంత కలవరపాటున పడిపోయింది. పశ్చాత్తాపంతో భయంతో ఆమె కృంగిపోయింది

"క్షమించండి అమ్మాయిగారూ!విశ్వాసాల సంగతి అలా ఉంచి యజమానులు అప్పగించిన కార్యభారాన్ని నిర్వహించటయే కదా నా కర్తవ్యం. ఇంక ఈ అలసత్వానికి స్వస్తి పలుకుతాను. ఆయాసాన్ని అలక్ష్యంచేసి మిమ్ములను అనుసరిస్తాను" అంటూ ఉత్సాహంతో సంసిద్ధురాలయింది పూర్ణ.

ముందు సాలవనం దాపుల వున్న శమీ వృక్షాన్ని వారు అన్వేషించాలి.ఆ పనిలో రవంత ఆయాసమే అయింది. చివరకు దాని ఉనికిని వారు గుర్తించారు.

"అదుగో అమ్మగారూ శమీ వృక్షం. యక్షులు ఆవాసముంటున్న శమీ వృక్షం అదే అయివుండాలి" అన్నది పూర్ణ ఉత్సాహంతో.

తన అన్వేషణ సఫలమయినందుకు సుజాత మనసు సంతోష తరంగిణి అయింది.

వారిరువురూ శమీ వృక్షందాపులకు చేరిపోయినారు.దానిపైని ఆవాసముంటున్న యక్షులు కన్పిస్తారని చూచింది పూర్ణ.

వృక్షంపైని కొమ్మలు రెమ్మలు పత్రాలు మాత్రమే కనిపించినాయి. యక్షులు కన్పించలేదు. మళ్ళీ ఆ పరిచారికలో కొంటెతనం తొంగిచూచింది.

"అమ్మగారూ! ఆ సన్యాసి చెప్పిన ప్రకారం గుర్తులను బట్టి చూస్తే యక్షులు ఆవాసముంటున్న శమీవృక్షం ఇదే! కాని ఇక్కడ చూస్తే శమీవృక్షమేకాని యక్షులు ఆవాసముంటున్న జాడ కన్పించటంలేదు.

అదిగో ఆ పైని చూడండి కొమ్మలకు రెమ్మలున్నాయి. రెమ్మలకు శమీ పత్రాలున్నాయి. పత్రాల మధ్యనించి మార్తాండుని కిరణలు తళతళిస్తున్నాయి.

కాని యక్షులు ఎక్కడున్నారో ఎంత వెదికినా కన్పించటల్లేదు. లేని యక్షులు ఉన్నపాయసాన్ని తిని వరాలిస్తారన్నది కలగా అన్పిస్తోంది" అన్నది పూర్ణ. ఆ మాటలకు ఎంతగానో నొచ్చుకుంది సుజాత. కనులు విశాలంచేసి పూర్ణవంక చూచింది.

ఆమె చూపుల వెనుక చురకత్తులు దాగున్నాయి.ముఖం విచ్చినమందారంలాగ అయిపోయింది. పరిహాస ప్రాయమయిన పూర్ణ మాటలు ములు వలె గుచ్చుకున్నాయి. మనసులో కలత అయింది.

"చాలించవే నీ పరిహాసం! ఆ చెప్పిన వారు ఎంతటి మహనీయులో నీకు తెలియదు. ముందు నీ మాటలు చాలించి నాతో బయలుదేరు. నైరంజరానదిలో స్నానం చేసి రావాలి" అన్నది సుజాత.

పరిచారిక పూర్ణకయితే ఆ శమీవృక్షం మీద యక్షులు కన్పిస్తారని రవంతఅయినా నమ్మకం కలగలేదు. అయినా యజమానురాలు ఇచ్చిన ఆజ్ఞ పాటించాలి కనుక ఆమెతోపాటు బయలుదేరింది.

నదీజలాల్లో జలక మాడింది సుజాత. శరీరంతోపాటు మనోగతమయిన మాలిన్యాలన్నింటినీ కడిగివేసుకుంది. ఆంతర్యాన్ని భక్తిభావంతో పరిశుద్ధమయిన ఆలోచనతో నింపుకుంది.

ఇప్పటి ఆమె మనస్థితి పవిత్ర గంగా తరంగిణిలా అయింది. పవిత్ర భావాలు పరిపూర్ణమయిన విశ్వాసాలు సింధూ జలాలవలె జాలువారుతున్నాయి. నిర్మలమయిన ఆంతర్య సప్తసింధువులు సంగమించినట్లుగా అయింది.

కనులు ఇంద్రనీలాలవలె తళతళించినాయి, శుభ్రవస్త్రాలను ధరించి ఒడ్డుకు చేరుకున్నదామె. ఇంక పాయసం నింపిన సువర్ణ పాత్రను తానే స్వయంగా శిరసున ఉంచుకుని నడువ సాగింది. ఆమెను పలకరించాలంటే భయపడిన పూర్ణ నిర్లిప్తురాలయి వెనుక నడుస్తోంది.

అల్లంత దూరంలో రసాలవనం దాపల శమీవృక్షం కన్పిస్తోంది. అక్కడకు చేరిపోయిన తరువాత కన్పించే దృశ్యాలను ఊహిస్తోంది పూర్ణ.

మరి రెండడుగులు వేసారు. వారి ప్రయాణానికి అవరోధమయింది. ముందుకు పడుతున్న అడుగును ఆపి ప్రక్కకు చూచింది సుజాత.

ఒక రసాల వృక్షచ్ఛాయలో శిధిల మానవ శరీరం ఒకటి కన్పిస్తోంది.

"ఎవరే యితడు?" ఆశ్చర్యంగా అడిగింది సుజాత.

"ఎవరో నమ్మా! స్పృహ కోల్పోయినట్లున్నాడు. ఆ శరీరస్థితి చూడరాదా? కొన్ని సంవత్సరాలుగా నిద్రాహారాలను వర్జించినాడని పిస్తోంది" అని బదులిచ్చింది పూర్ణ. "అతనిది శిధిల శరీరమయినా రోగగ్రస్తుడులా అన్పించటల్లేదు సంస్కారమెరుగని శిరోజాలతో చాకిరిదాకిరిగా కన్పిస్తున్నా భిక్షుకుడుఅన్పించుటల్లేదు. అతనివంక చూస్తుంటే అడుగుముందుకు పడటల్లేదు" అన్నది సుజాత.ఆమె హృదయం జాలితో నిండిపోయింది. పూర్ణ కనులు అప్పగించి చూడసాగింది.

సుజాత జీర్ణవస్త్రాలతో ఉన్న అతని వంక నడిచింది.పవిత్ర భారంగా శిరసున ఉంచుకున్న పాయస పాత్రను ప్రక్కన ఉంచి స్పృహ కోల్పోయిన ఆ మానవ ప్రాణికి సపర్యలు చేయటం ప్రారంభించింది.

పూర్ణ పరుగు పరుగున వెళ్ళి నదీ జలాలను తీసుకు వచ్చింది. సపర్యలు చేసి దాహశాంతి జరిపించిన తరువాత అతడు రవంత స్వస్థుడయినాడు.

అల్లనల్లన రెప్పలు విప్పినాడు.

అతనివి సువిశాల సుందరతర నయనాలు! చక్రవర్తులను తలపించే చూపులతనివి.నుదురుసరస్వతినిసత్కరించాలని అమరించిన పీఠికలా విశాలంగా ఉంది. ఎగుబుజాలు. ఎందెందు చూచినా అన్నీ రాజ లక్షణాలే కనపడుతున్నాయి.

"తెరువరీ! నీ వెవరవయ్యా! దిక్కుమాలిన చోటు చిక్కుకున పడినావు?" అని అడిగింది సుజాత.

"తల్లీ! నేను శాక్యసింహుడను. నా పేరు గౌతముడు.నా తండ్రి శుద్ధోదన మహారాజు. కపిలవస్తు నా నగరం.నాకన్న తల్లి మాయాదేవి. పెంచిన తల్లి ప్రజాపతి గౌతమి. రాహులమాత నా అర్ధంగి" అన్నాడతడు.వింటున్న సుజాత విభ్రాంత అయిపోయింది. పూర్ణ పాతిన మేకులా బిగుసుకు పోయింది.

నిరాహారుడే అయినప్పటికీ అతని కంఠస్వరం మేఘ మృదంగ నాదాలను నినదిస్తోంది.

"రాజా! నీకీదురవస్థ ఏమిటయ్యా! రాహుల మాతయిన యశోధర నుదుటవ్రాతను మార్చేయాలని నీ అభిప్రాయమా? మరికొంతసేపు నీవు నా కంట పడకుంటే ఏమిజరిగి వుండేదో ఒక్కసారి ఊహించుకో" అన్నది సుజాత. అదిదుఃఖమూ మందలింపూ సమ్మిశ్రితమయిన స్వరం! గౌతముడు శారీరక శక్తులను సమీకరించుకుని లేచి కూర్చున్నాడు.

"తల్లీ! నా తనువు విడిచిపోకుండా ప్రాణాలను కాపాడినందులకు శతానేక వందనాలు, నాకు పునర్జన్మ విచ్చినందుకు నిన్ను దేవతగాభావించి శిరసువంచి ప్రణమిల్లుతున్నాను.

ఆనాడు తన కుక్షి కుహరంలో నాకు ఆకృతినిచ్చి పెంచినమాయాదేవి నా కన్నతల్లి. ఏడుదినాలపసి గుడ్డుగా ఉన్నప్పుడు కన్నతల్లి కన్నుమూస్తే, తన ఒడి నాకుయ్యాలగా అమర్చిన ప్రజాపతిగౌతమి పవిత్రమూర్తి నా పెంచిన తల్లి. మరల

సుజాత

ఈనాడు నాకు పునర్జన్మ ప్రసాదించిన నీవు కూ నాకు మాతృమూర్తివి!

అమ్మా! నీ వెవరు?" అని మధుర స్వరాన ప్రశ్నించినాడు గౌతముడు. ఆ మాటల మాధుర్యానికి, మమతాపూర్ణ మయిన వాగ్ఝరికి కదలిపోయింది సుజాత.

'ఈతడెంత మహనీయుడో!' అనుకుందామె.

"రాజా! నేను ఒక సేనానాయకుని కన్నబిడ్డను. నీలాగే కన్నువిప్పిననాడు కన్నతల్లి కోల్పడిన నిర్భాగ్యురాలను. నా తండ్రి యుద్ధ సమయాలలో మాగధౌంబిలకు చమూపతిగా ఉద్యమిస్తారు.

శాంతి సమయాలలో ఈ ప్రాంతాలలో మగధమహపతులకు ప్రతినిధిగా ఉంటారు. కన్నెచెర విడిపించుకునే పున్నెం సంపాదించుకోవాలని ఒక వ్రతం ప్రారంభించి నాను. ఒక సన్యాసి ఆ వ్రతానికి ఉద్యాపన సూచించినాడు. ఈ దాపుల ఉండే శమీవృక్షం మీది యక్షులను అలరించి వరమడిగి తెచ్చుకోమన్నాడు.

ఇంత త్వరగా నా పని పూర్తి అవుతుందని అనుకోలేదు" అన్నది సుజాత. పూర్ణ నిర్విణ్ణురాలయింది.

వెళ్ళు తల్లీ! కన్నెచెర వాదిలించుకునేందుకు నీవు ప్రారంభించిన వ్రతానికి ఉద్యాపన పూర్తి కానిచ్చుకో! యక్షుల అనుగ్రహాన్ని సంపాదించు. యోగ్యుడయిన భర్త నీకు లభించాలని మనఃపూర్వకంగా కోరుకుంటున్నాను. ఒకవేళ నేను అర్థించిన సిద్ధి నాకు లభించి సిద్ధార్థుడను కాగలిగిన నీ పేరు ఈ తనువు ఉన్నంత కాలం జ్ఞాపకం పెట్టుకుంటాను" అన్నాడు శాక్యసింహుడు.

కాని సుజాత ఆ చోటు విడిచివెళ్ళలేదు. ఆమెనేత్రాలు అశ్రు పూర్ణకుంభాల వలె అయినాయి.

మనో వటలం బాధా పరితప్తమయి చిరిగిపోయింది. ఆతని పాదాలనుతాకి కళ్ళకు అదుమంది సుజాత.

"శాక్యసింహా! నేను నిన్ను వదలివెళ్ళిపోతే ఈ సూర్యాస్తమయం జరిగేవరకయినా నీవు జీవించలేవు. ఈ సువర్ణ పాత్రలోపాయసముంది. అది స్వీకరించి అసువులు నిల్పుకో!" అని ప్రాధేయపడిందామె.

గౌతముడు అందుకు నిరాకరించినాడు.

"తల్లీ! నీలాగే నేనూ వ్రతమారంభించినాను. ఇప్పటికి ఆరు సంవత్సరాలు పూర్తి అయినాయి. నిరాహారంగా ఈ శరీరాన్ని శుష్కింపచేస్తే అహంకారంనశించి జ్ఞానోదయమవుతుందని వ్రత మారంభించాను.

ఇప్పుడు పాయసాన్ని స్వీకరిస్తే అది వ్రత భంగమ్‌కదా! ప్రాణదాతవు కనుక ప్రణమిల్లుతున్నాను. నన్ను ప్రలోభపెట్టి వ్రతభంగంచేయకు. నీ దారిన నీవు పో!" అన్నాడుగౌతముడు స్థిరమయిన స్వరంతో

ఆ మాటలకు ఎంతో బాధపడింది సుజాత.

"ఇందుకోసమా నీవు సంపదలన్నింటినీ వొదులుకుని వచ్చావు.

రాజా!నీవు త్యాగివి. మహనీయుడవు. మనుషులకు అసాధ్యమయిన వ్రతాన్ని ఆచరించావు.

నీకు చెప్పగలిగినదాననుకాను.

అయినా మనసు నిలువరించుకోలేక మాట్లాడుతున్నాను.

శరీర మాద్యంఖలు ధర్మ సాధన అన్నారు కదా ఆర్యులు.

ఈ శరీరం ప్రాణరహితమయినవెనుక మానవుడు సాధించగలిగిన దేమున్నది? మనసూ, అంతర్యమా, ఆత్మా అన్నీ ఈ శరీరాన్ని ఆశ్రయించుకుని ఉంటాయి కదా! శరీరాన్ని దాని ధర్మాలను అలక్ష్యం చేసిననాడు అది శిధిలమవుతుంది. జ్ఞానోదయమయినా అది ఆచరించేందుకు నీవు వుండవు. ఇతరులకు చెప్పేందుకు నీమాట ఉండదు. అవి లేనినాడు జ్ఞానమనేది ప్రయోజనం లేనిది అవుతుంది. అందువించి శరీరధర్మాలను విడనాడినవారి జ్ఞాన సంపదవృధా!

నీకు ఏదయినా తెలియాలి అంటే నీవు వుండాలి. తెలిసిన జ్ఞానసంపదను పంచి యివ్వాలన్నానువ్వు వుండాలి. మనిషి సజీవంగా ఉండాలి అంటే ఆహారాన్ని స్వీకరించాలి అన్నది భౌతిక ధర్మంకదా!

ఆ ధర్మాన్ని విస్మరించినావు నీవు.

బ్రతుకు అగాధాలు తెలియని అబలను నేను. ఆలోచనల అంతు తెలియని ఆడపిల్లను. ఇలా వాచాలిని అయిఅధికంగా మాట్లాడినందుకు నన్ను క్షమించు. లేదా ఏదయినా శిక్ష విధించండి. సంతోషంగా భరిస్తాను.

కాని నేనిచ్చే పాయసాన్ని తృణీకరించకండి" అన్నదామె. గౌతముడు శిరసు వంచి ఆలోచనా మగ్నుడయినాడు.

"శరీర మాద్యంఖలు ధర్మసాధనమ్" అంటున్న ఆమె మాటలు ఆతని అంతర్యాన్ని తాకినాయి.

ఆరు సంవత్సరాల సుదీర్ఘ అరణ్యవాసం! విసుగెత్తిన సహచరులు అయిదుగురు కాశికి పారిపోవటం! శరీరం శుష్కించి నిర్జీవమయేందుకు సంసిద్ధం కావటం! అన్నీ వరుసగా జ్ఞాపకం వచ్చినాయి.

అవును ఈ వేళ ఈ ముగ్ధ చూచిఉండకపోతే ప్రాణాలు ప్రకృతిగా పరిణమించేవి. శరీరం చైతన్య రహితమయిన వెనుక జ్ఞానోదయం ఎవరికి కలుగుతుంది? శరీరం లేకుండా సంబుద్ధుడు కావటం ఎలా? ఎలా??" అని ఆలోచించినాడు గౌతముడు.

ఆతని పెదవులు అరవిచ్చుకున్నాయి. దరహస రోచిస్సులు ముఖమంతా క్రమ్ముకున్నాయి. సువిశాల సుందర నయనాలు కాంతి పూర్ణాలయినాయి.

మనోగతమయిన సంశయ పూర్ణమయిన దుఃఖభారం రవంతగా ఉపశమించినట్లు అయింది.

"తల్లీ! ఈ గౌతముడు సంబుద్ధుడయి ఈభరత వర్షానికి ఇవ్వకలిగినదిఏమయినా ఉంటే; అందుకు తూలికవు నీవే నన్న సత్యాన్ని చరిత్ర గుర్తించకపోదు.

గౌతముడు బుద్ధుడయితే ఆ చరిత్రలో సుజాత సువర్ణ అధ్యాయమై మిగిలిపోతుంది. అంటూ అంజిలి సంఘటించి ముందుకు చాచినాడు గౌతముడు.

సుజాత మనసు ఆనందకేదారమయింది. ఆమెఅంతర్యం జలసింధువులా వుత్తుంగ తరంగిణి అయింది.

"రాజా! నీవే నాకు ప్రత్యక్షమయిన యక్షుడవు. ఈ సువర్ణ పాత్రలోని పాయసాన్ని నీవు చాచిన అంజలిలో సమర్పించుకుని ధన్యురాలను అవుతున్నాను. నా వ్రతానికి ఉద్యాపన అపురూపమయినది, చారిత్రాత్మకమయినది అని భావించుకుంటున్నాను" అంటూ చాచిన గౌతముని అంజలిలో పాయసాన్ని నింపిందిసుజాత.

పాయసాన్ని త్రాగి నిరశన వ్రతాన్ని విరమించినాడు గౌతముడు. సంతృప్తుడయినాడు.

తృప్తితో నిండిన ఆతనిముఖముద్రను చూచి పులకించిపోయింది సుజాత!

—లల్లాదేవి.



ఓ!వసంత! ఓహో!! వసంత
—శ్రీ మారేమండ శ్రీనివాసరావు

"నాకు రైలు ప్రయాణాలంటే భయమోయ్!"

"ఏం! నీవెక్కిన రైలు ఎప్పుడైన యాక్సిడెంట్ అయిందా?"

"అబ్బే అదేంలేదు. ఒకసారి రైలులో ఒక అమ్మాయి పరిచయమయిందంటే."

"మరింకేం!హాయిగా స్నేహంచేయక".

"అదీ అయింది—ఆ తర్వాత నన్ను పెళ్ళి చేసుకుంది".

—పి. స్వర్ణ, గుంటూరు

మాస్టారు : వేరుశెనగ మొక్కలో కాయలు భూమిలోనే ఎందుకు కాస్తాయి?

విద్యార్థి : ఈ మధ్య దొంగతనాలు ఎక్కువయినవి కదా! అందుకని సార్!

—కె.సి. రామసుబ్బయ్య, మైదుకూరు

తండ్రి :- ఏరా. ఇవ్వాళ ఒక్క బిందె నీళ్ళు తోడలేదేరా ?

కొడుకు :— మీ పిచ్చిగానీ నాన్నా. బిందెలెక్కడైనా నీళ్ళుతోడతాయా ?

—ఎం. కమలాకాంత్, విస్సన్నపేట

## SOME COMMON MISCONCEPTIONS ABOUT 1984 FORM 1040

Many Tax Payers simply pass up available tax breaks spelled out in the law. Tax payers make quick assumption that they do not qualify or they do not spend time to go to the bottom.

Work through your return line by line with a bias that you are entitled to every deduction and credit on the return.

### 1. NO AVERAGING UNLESS INCOME TAKES A BIG JUMP BECAUSE OF NEW TOUGH RULES

You now compare your current taxable income to your average taxable income for three, instead of four and also your 84 taxable income must exceed 140% instead of 120% in the past, for you to qualify for income averaging. Surprise result: Even under the present rules there are occassions when you may qualify without a big jump. The critical figure is TAXABLE INCOME and NOT total income. Thus you may qualify due to a drop in your deductions, exemptions and business losses.

Also it may be that you had a big income 4 years ago; under the new rules income from that year would not increase your average because 4th year does not count.

### 2. CASUALTY LOSS FOR DAMAGE TO YOUR CAR

The 10% floor does not apply if part of your car usage is dedcutable in your business or profession. Example: Your adjusted gross income is $60,000 and your appropriate that 60% of your car usage is in your business or profession. You sustained a loss of $600 due to minor mishap while driving on a personal errand. You can dedcut 60%x600=$360 as casualty loss.

### 3. SALES TAX DEDCUTIONS

The state sales tax tables based on family size and income may not always be correct for you. You probably have kept receipts for all of your big ticket purchases. The total amount of sales tax paid may be more than what you can claim from the standard tables. The expensive items you purchased include many more than are allowed in addition to the sales tax tables(eg., furniture,appliances, home computers, sterio, vcr etc.).

### 4. CHILD CARE CREDIT

This credit is available only when both spouses are gianfully employed. Gainfull employment includes part time work, full time studies and even looking for jobs. If eligible you may be entitled for credit upto $480 for one and $960 for two or more dependents. This applies to the care of disabled spouse too. The key element is expenses paid to some one to look after your dependents or disabled spouse.

## INCOME SPLITTING

INCOME SPLITTING among the family members is one of the simplest and most over-looked Tax saving strategy. Details in NEXT ISSUE

—— DAMA VENKAIAH ,TAX,INSURANCE & PENSION CONSULTANT

మప్రశాంతి

శ్లో॥ అర్థానామార్థనేదుఃఖం అర్జితానాంచ రక్షణే ।
ఆర్జేదుఃఖం వ్యయేదుఃఖం కిమర్థం దుఃఖభాజనమ్ ॥

తా. ద్రవ్యము సంపాదించుటయందు దుఃఖము దానిని కాపాడుటయందు దుఃఖము, దాని ఆదాయమందును వ్యయమందును దుఃఖము కాబట్టి దుఃఖమునకు మూలమైన ధనమెందుకనుట.

శ్లో. హరిణాసి హరేణాపి బ్రహ్మణాసి మురైరపి ।
లలాట లిఖితా రేఖా పరిమార్ ష్టుం నశక్యతే ॥

తా. విష్ణువుచేతగాని, శివునిచేతగాని, బ్రహ్మచేతగాని, ఇతరమైన దేవతలచేగాని నొసట వ్రాయబడిన వ్రాత తుడిచివేయ నలవికాదు (మనుష్యమాత్రులచే నేమి కాగలదు.)

## మధుతోరణం

పోతున్నది పాత యుగం— పోనీ, పోనీ
వస్తున్నది కొత్త తరం— రానీ, రానీ
గిసమొలలై ఉన్న లతా విసరమ్ములకు
కుసుమాలే వసనావళి కానీ, కానీ

నైరాశ్యం అలముకునే నర హృదయంలో
నవ తిమిరం పరచుకునే గిరి వదనంలో
తరుణారుణ దావానల కీలావళులు
చెలరేగుట బింబించును నవ కవనంలో

పరిణామం తప్పదనే కోయిల పాట
విరబూయుట సహజమనే మామిడి కోట
వద్దన్నా, కద్దన్నా, ఎవరేమన్నా
వినిపించును, కనిపించును మన కేటేట

మండిపడే జండాతో ఒక పాలాశం
గింజుకునే గుండెలలో ఒక ఆవేశం
ఉల్లోలం, కల్లోలం ఉండే రీతి
ఉల్లేఖించాలనుటే కవి ఆదేశం

పొరపాట్లను చేస్తుంది నవ యౌవనము
రహదారిన పోతుంది నవ జీవనము
ఈ తరము, ఈ జనము కోరే దేమో
తెలుసుకునే తలపుంటే అదె సద్గుణము

మరుభూముల వెలయాలీ నవ నందనము
శ్రమజీవులు పొందాలీ అభినందనము
సమవాదం మన వేదం కావాలంటే
జనులందున రావాలీ పరివర్తనము

అనురాగపు విరజాజులు విలసిల్లాలి
హృదయంలో సౌగంధ్యం వెదజల్లాలి
మధుమాస ప్రథమోదయ మంగళ వేళ
సౌహార్దపు విరితేనెల జల్లు పడాలి

— డా. దాశరథి
— కృతజ్ఞతలతో, తె.క.స.

## మందార మకరందాలు

శ్రీకైవల్యపదంబుఁ జేరుటకునై
చింతించెదన్ లోకర
క్షైకారంభకు భక్తపాలనకళా
సంరంభకున్ దానవో
ద్రేకస్తంభకుఁ గేళిలోలవిలస
ద్దృగ్జాలసంభూతనా
నాకంజాతభవాండకుంభకు మహా
నందాంగనాడింభకున్.

శ్రీమదాంధ్రమహాభాగవతంలోని మొదటిపద్య మిది. అంటే సంస్కృత నాటకాల్లోని నాందీశ్లోకం లాంటిది. కావ్యప్రారంభంలో ఆశీస్సుగాని, నమస్సుగాని, కథాసూచనంగానీ ఉండాలని పెద్దల ఆదేశం. ఈ పద్యంలో నమస్కృతీ ఉంది, కథావిష్కృతీ ఉంది.

మహానందాంగనాడింభకుడు భాగవతకథానాయకుడు. అతని స్మరణం అంటే వస్తువరణమే కదా! ఇంతకూ, భాగవతాన్ని తెనిగించుమని ఆనతిచ్చినవాడు రామభద్రుడు. కాని, ఈ కృతి అందుకున్నవాడు నందనందనుడు. అందుకే పోతన్న ఆ నందకుమారుని అనంతముఖ అవతార రహస్యాల్ని ఈపద్యంలో పొందుపరచినాడు. 'లోకరక్షైకారంభకు' అనడంలో పరమాత్ముని స్థితికరత్వాన్ని— "భక్తపాలన కళాసంరంభకు" అనడంలో గజేంద్రుని లాంటి ఆర్తులను ఆదుకునే గుణాన్ని— "దానవోద్రేకస్తంభకు" అనడంలో హిరణ్యకశిపునివంటి రాక్షసప్రవృత్తులను అణగార్చే వనితనాన్ని— "కేళిలోలవిలసద్దృగ్జాలసంభూత నానాకంజాతభవాండకుంభకు" అనడంలో ప్రధానంగా సృష్టిలీలను, కేళీ శబ్దంచేత ఒకరకంగా కృష్ణలీలను ధ్వనింపజేసినాడు.

ఇంతటి మహార్థాన్ని ధ్వనింపజేస్తూనే పోతన్న తనకు వెన్నతో పెట్టిన పద్యవిద్యను మరువలేదు. "డింభకుణ్ణి" మనస్సులో అనుకున్నాడు. అందుకు అనుగుణంగా అనుగుణంగా అందుకున్నాడు. "ఆరంభకున్" "సంరంభకున్" "స్తంభకున్" "కుంభకున్" అంటూ సమాసాంతంలో అంత్యప్రాసలు కూర్చే వింతవిద్య ఇది. ఏమిటి దీని ప్రయోజనం? చెవికి చవులూరించే నాదసుఖం. బిందుపూర్వక భకారాన్ని పునరుక్తం చేసి మహాస్త్రనాదాన్ని పూరించినాడు పోతన్న. పదం, అర్థం పొందిన మధుర సమ్మేళనం ఈ పద్యం.

ఈ పద్యంలో పోతన్న ఆశిస్తున్నది ఏకృతిభర్తకో విశ్వభర్త ఇచ్చే ఆశీస్సులు కాదు. అసలీకృతికి ఏ నరపతీ కృతిపతి కాడు— శ్రియఃపతి తప్ప. అంతటి సిరిదొరను ఈఅమాయకుడు అర్థించిం దేమిటి? కేవలం కైవల్యం. శరీర— ఇంద్రియవిముక్తమైన ఆత్మ కేవలమైనది. అది పొందేస్థితి కైవల్యం. ముముక్షువైన పోతన్న కాంక్షించేది కైవల్యమే. కాసులు కాదు.

"మందార మకరందాలు" యువభారతీ ప్రచురణ: వ్యాఖ్య: డా. సి. నారాయణరెడ్డి
వారందరకీ కృతజ్ఞతలతో
— కె.ర.


*For Your Legal Needs in the Tri-State Area*

**RADHIKA S. NAGUBANDI**
**ATTORNEY AT LAW**

**49 Maple Avenue, New City, NY 10956**

- REAL ESTATE
- IMMIGRATION
- MATRIMONIAL
- WILLS
- PROBATE
- PARTNERSHIPS
- INCORPORATIONS
- ESTATE PLANNING
- BUSINESS MATTERS

- *Admitted to practice law in NY, NJ, CT & MN*
- *Juris Doctor (cum laude), Hamline School of Law, MN*
- *Recipient of American Jurisprudence Awards*
- *Bachelor of Law, Andhra University, India*

APPOINTMENTS CAN BE MADE IN NEW YORK & NEW JERSEY:

**(914) 634-3696 — (914) 634-4004** (evenings)

CORALS, PEARLS , JADE , CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 212-779-2947
34-36 , 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE
VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

# ఓ కప్పు కాఫీ

**శ్రీహర్ష**

ఉగాదినాడు పంచాంగ శ్రవణం తరవాత పంతులుగారిని పక్కకి పిలిచి నా మాట అడిగాను–శ్రీమతి అడగమంది.

ఆయన అర నిమిషం కళ్ళు మూసుకుని వేళ్ళు లెక్కపెట్టి పంచాంగం క్షణ మాత్రం అవలోకించి "ఓ! దివ్యంగా ఉంది–ప్రమోషను. నూతన వస్త్ర ప్రాప్తి. బంధు ప్రీతి! కళ్యాణ యోగం!" అన్నారు.

"నాకు పెళ్ళి అయిందండీ!" అన్నాను.

"అలాగా! రామ్మూర్తిగారేమో అను కున్నానులెండి. అయితే మీకు పుత్ర సంతాన ప్రాప్తి! మీ నక్షత్ర బలంవల్ల మీ ధర్మపత్నికి కూడా మీ యోగాలన్నీ పడతాయి! దివ్యంగా ఉంది. దివ్యంగానూ!" అని చెయ్యి జాపేరు.

"నాకు సాముద్రికంరాదండీ!" అన్నాను.

"రానక్కర లేదండీ! ఆ చేతిలో యథా శక్తి దక్షిణ వేస్తే చాలు! ఉగాది పుణ్య కాలం! నాకవతలం చాలా పన్లున్నాయి" అన్నాడాయన.

అయిదు నోటొకటి వేశాను. ఆయన ఇంప్రెస్ అయ్యాడులా ఉంది. శత పుత్ర ధన కనక వస్తువాహన రాజ పూజాదులు కలగాలని ఆశీర్వదించారు. వెంటనే నా కొత్త సూటుకి తగిన షూ కొనాలని శ్రీమతి అంది. కాదన్నాను షాపులో నాలుగో జత వేసుకుని నడిచాను. ఆ జత శ్రీమతికి నచ్చింది. "రెండొందలు అరవై! సేల్స్ టాక్స్ ఎగస్ట్రా!" అన్నాడు సేల్స్‌మన్ ఉచిత బహుమతి ఇస్తున్న సంతోషంతో.

కూరలు కిలో రెండు రూపాయలు చెప్తే రూపాయిన్నరకి అడగొచ్చు. వాళ్ళివ్వరను కోండి. వెంటనే ముఖం తిప్పేసుకుంటే పరవాలేదు. వాళ్ళ డర్టీ లుక్స్ మనకి కనిపించవు. స్టీలు గిన్నెలూ పువ్వులూ అన్నీ బేరం ఆడొచ్చును. కాని ఇలాటి ఎయిర్ కండిషండ్ షాపుల్లో ధరలు ఎలాగ చెప్పినా నోరు విప్పకూడదు వెంటనే నోట్లు ఇచ్చెయ్యాలి. అది నాగరికత.

శ్రీమతి మూడునోట్లు తీసి అతనికి ఇవ్వబోతోంటే చివరి ప్రయత్నంగా. "అవి అంత కంఫర్టబుల్‌గా లేవు ... మరోచోట చూద్దాం" అన్నాను జనాంతికంగా.

"చూడ్డానికి ఎంతో తీవిగా ఉన్నాయండీ! కంఫర్ట్ కేముంది! నెల రోజులు వాడితే అవే సరిపోతాయి" అనేసి ఆవిడ నోట్లు ఇచ్చింది. అతనో రసీదూ రెండు అయిదు నోట్లూ నాలుగు రూపాయిలూ ఇచ్చేరు.

## కొత్త జోడు

తీసుకుని షేపులో వేసుకున్నాను.

సగటు మనిషికి నెలసరి ఆదాయం ఒక చెప్పులజత అని అనుకున్నాను. ఏమిటో బాధగా వుంది.

చిన్నప్పుడు చెప్పులు వేసుకుని తిరిగే అలవాటు లేదు. నాకే కాదు. నాతోటి వారందరికీని. ఒకజత ఉన్నా అది స్పెషల్



అకేషన్స్‌కి మాత్రం వాడుకలోకి వొచ్చేది. స్కూలు ఇన్‌స్పెక్షనూ, కొత్తబట్టలూలాంటి అకేషన్స్‌కి. వినాయక చవితి తరవాత నాలుగైదురోజులు. వినాయక చవితి రాత్రి రోడ్లనిండా పల్లేరుకాయలు పోసేవారు. ఇళ్ళ మీద రాళ్ళు విసిరేవారు. అలా చేసి తిట్లు తింటే శుభంట. మా ఇంటి ప్రక్కన ఒక రైతు ఉండేవాడు. అతనా రాత్రి తిట్లకి లంకించుకుంటే అది అంతంలేని ఆశుకవిత్వం లాగ ఉండేది. కత్తిలేని బూతు తిట్లు రెండు గంటల సేపు తిట్టి ఆ తరవాత కడుపు నిండా తాగి తిని పడుకున్నాక మేమూ నిద్రపోయే వాళ్ళం. ఆ రకం బూతులు అప్పటికి మా జిల్లాలో మాత్రమే వినిపిస్తూ ఉండేవి. ప్చ్! ఈ రోజుల్లో విశాఖ జిల్లాలో కూడా అవి వినిపించడం లేదు లేకుంటే కొంత మంది టూ ఇన్ వన్/త్రీయిన్ వన్ పాటల రచయితలకి కొంత ఇన్‌స్పిరేషన్ వొచ్చి ఉండేదేమో! వాళ్ళ బెస్ట్ ఎఫర్ట్స్ కూడా బహుమతి మాట అలా ఉంచి సాధారణ ప్రచురణకి కూడా ఆ రైతు స్వీకరించి ఉండే వాడు కాదు.

మా ఊరినిండా, ముఖ్యంగా మెయిన్ రోడ్డు పక్కల్లో పెద్ద పెద్ద చెట్లు ఉండేవి. ఎండలో కాళ్ళు కాలి వాటి నీడకి చేరితే పాదాలూ మనసూ కూడా చల్లబడేవి. ఎలెక్ట్రిక్ పోల్స్ వెయ్యడానికి ఆ మహా వృక్షాలని నరికేసి నందనవనాన్ని స్మశానంగా మార్చినా మా వూరి పెద్దలకి కోపం రాలేదు. మా ఇంటి పక్క రైతు వాళ్ళని పది నిమిషాలు మాత్రం తిట్టి ఊరు కున్నాడు ఆ తిట్లలో అతని మామూలు పవర్ లోపించడం అతని బాధకి గుర్తు అనుకుంటాను.

రెండొందల ఎనభయ్యారు రూపాయిల జోళ్ళు! ఆ చెట్ల కింద నీడలో అవసరమే లేని పాదరక్షలు! వాటిని మోసుకుంటూ బయటి ఎండలోకి వొచ్చాము. నాకారోజుల పెద్ద చెట్లే జ్ఞాపకం వొస్తున్నాయి. "అన్నిటికీ ఖరీదులు చూస్తే ఎలాగండీ! విలువ చూడాలి!" అని శ్రీమతి హితవు చెప్పింది. గుడ్ గాడ్!

**బోనస్ :**

సుభాషితమ్: నాలుగు రూపాయలదైనా గొడుగు నెత్తిమీదే వుంటుంది. నాలుగు వొందలదయినా చెప్పు కాలికిందనే వుంటుంది.

# పండుగ వంటలు

## పూనా బర్ఫీ

| | | |
|---|---|---|
| పచ్చి బియ్యం | — | 1 కప్పు |
| చక్కెర | — | 1 కప్పు |
| జీడిపప్పు | — | 10 |
| ఏలకుపొడి | — | 1/2 చెంచా |
| నెయ్యి | — | 4 చెంచాలు |
| పెద్ద కొబ్బరికాయ | — | 1 |

బియ్యం శుభ్రం చేసుకొని బాగా కడిగి నీళ్ళు పూర్తిగా జారిపోనిచ్చి ఏదైనా వస్త్రం మీద ఆరబెట్టాలి. బాగా కడిగి ఆరినతర్వాత బాణలిలో బియ్యాన్ని ఎరుపు రంగుకు వచ్చేంతవరకు వేయించి ఆ తర్వాత మెత్తగా పొడి చేసుకోవాలి.

కొబ్బరికాయ తురుముకొని ¾ కప్పు నీళ్ళు పోసి పిండి చిక్కగా పాలు తీసుకోవాలి జీడిపప్పు సన్న పలుకులుగా చేసి నేతిలో వేయించి వుంచుకోవాలి ఒక పాత్రలో కొబ్బరి పాలు. చక్కెర. బియ్యపుపిండి మూడిటిని కలిపి పొయ్యి మీద సన్న సెగ మీద వుంచి కలుపుతూ వుండాలి. బాగా గరిటెతో తిప్పి గట్టిగా తయారైన తర్వాత జీడిపప్పు, ఏలకుపొడి. నెయ్యి వేసి పక్వ మగారాగానే పళ్ళానికి నెయ్యిరాసి అందులో దిమ్మరించి బిళ్ళలుగా కోయాలి. ఖర్చు తక్కువలో తయారుచేసిన ఈ పిండివంట చాలారుచిగా ఆరోగ్యప్రదంగా వుంటుంది.

—శ్రీకంఠి విజయ

## వెన్న బాదుషా

| | | |
|---|---|---|
| మైదాపిండి | — | 4 కప్పులు |
| వెన్న | — | 1 కప్పు |
| చక్కెర | — | 2 కప్పులు |
| నెయ్యి | — | 500 గ్రాములు |
| సోడాపువ్వు | — | 1/2 చెంచా |
| కేసరి పొడి | — | 1/4 చెంచా |
| ఏలక్కాయలు | — | 8 |
| పచ్చ కర్పూరం, కుంకుమ పువ్వు | | |
| పాలు | — | 1 గరిటె |

పైనచెప్పిన వస్తువులన్నిటిని ఒకటిగా చేర్చి కలుపుకొని బిళ్ళలు చేయాలి. మధ్యలో బిళ్ళలన్ని (బాదుషా ఆకారం కోసం) కొద్దిగా అదిమి నేతిలో వేయించి తీయాలి.

—శ్రీకంఠి విజయ

గోదావరిలో ఓ లాంచి జోరున పోతుంది. ఇంజన్‌కి ఏదో ట్రబుల్ వచ్చి కొంత దూరాన ఆగిపోయింది. "చూస్తారేమయ్యా! దిగి తొయ్యండి" అని విసుక్కున్నాడు లాంచి డ్రైవర్.

అతడింతకుముందు బస్సుడ్రైవరులెండి!

దేవుడు భక్తుడితో: వత్సా! ఏమి నీకోరిక?

భకుడు: భక్తుల కోరికలు తెలియని నీవేమి దేవుడవయ్యా?!

మంచింశెట్టి శ్రీనివాసు పురుషోత్తపల్లి

ముద్దాయికి ఉరిశిక్షపడింది. చివరిమాటగా ముద్దాయి "అయ్యా ఆకాశంలో గాలి ఉండదుకదా! నేను చనిపోయిన తర్వాత స్వర్గానికి పోకుండా మధ్యలోనే ఆగిపోతే ఎలా?" అనుమానం వ్యక్తపరిచాడు.

"ఏంట్రా రాము. నీకు తెలుగులో నూటికి నూరు మార్కులొచ్చా యేంటి?" అడిగాడు రాముని వాళ్ళ నాన్న.

"ఆ ఏంలేదు. నాలోల్ నంబర్ మాస్టారి లెక్క నంబరట!" చెప్పాడు రాము.

జె. ఆర్. యస్. రవీందర్, వరంగల్




## ఆడది - ఆవేదన

ఆడదానిగా, ఆలిగా
అవతరించిన ఓ స్త్రీ!
అనుమానం, అసూయలు
నీ జీవిత నేస్తాలే కదూ?
అందుకేనేమో,
ఆ వేదనలూ, ఆరని జ్వాలలూ
నిన్నంటే వుంటాయి తోబుట్టువుల్లా!
ఆడపడుచులే నీ పాలిట కష్టాలు,
అత్తమామలే నీ స్వేచ్ఛకు ఆనకట్టలు!
ఆదరించే భర్తే అవుతాడు నీకు
ప్రతిబంధకం!
ఇక నీ జీవితమే ఓ సుడిగుండం!
అది నీ బ్రతుక్కే యమగండం!!

—బి. శారదాదేవి

మినీ కథ

# సాక్ష్యంలేని హత్య

"ఐ లవ్ యు. ఐ లవ్ యు డార్లింగ్... నీవు లేని ఈ జీవితం నాకొద్దనిపిస్తూంది. ప్లీజ్ డియర్ నా మాట విను.... అతనికి డైవర్స్ యిచ్చేయి- నా దగ్గరికి వచ్చేయి- పోనీ డైవర్స్ అక్కరలేదు. అలా వచ్చేయి.... ఎన్నిసార్లు అడిగినా నా మాటకి జవాబు చెప్పవు.... నీ ఉద్దేశం ఏమిటసలు? నిజంగా నా మీద ప్రేమ వుంటే అతన్ని వదలడానికెందుకిష్టపడవు? ఇవాళ ఏదో ఒకటి తేల్చి చెప్పు.... ఇంక ఈ టార్చర్ నేను సహించలేను–"అతను.

"డియర్ ఎన్నిసార్లు చెప్పాలి నీకు.... నీకు తెలుసు. నేను రాలేని కారణం.... అతను బతికుండగా నేను ఆయన్ని వదిలి రాలేను–" ఆమె–

"అంతేనా....ఆరోజు ఎప్పుడు వస్తుంది? వచ్చేవరకు నేను నీ కోసం రోజూ చస్తూ బతకాలా?" అతని కంఠంలో కోపం.

"డోన్ట్ బి ఫూలిష్.. పదేళ్ళు కాపురం చేసిన భర్త అవిటివాడయ్యాడని నిరాధారంగా ఎలా వదిలిరాను? వచ్చినా ఆ పాప చింతనతో నీతోఆనందంగా వుండగలనా?"

"ప్లీజ్ గో ఎవే.. నాకింకేం చెప్పకు.... వెళ్ళు.... అసలు నీవెందుకు కన్పించావు నాకు?....అసలు నిన్నెందుకు ప్రేమించాను నేను?– నన్నెందుకిలా హింసిస్తున్నావు? వెళ్ళు. నేను నీకేం కాను.. ప్లీజ్ నన్ను వదిలి వెళ్ళు' అతని ఆక్రోశం–

* * *

'అతను వున్నన్ని రోజులు అతన్ని వదిలి రాలేదు.. అంటే ఆమె రావాలంటే అతను చావాలి.. ఆ రోజు కోసం ఎన్నాళ్ళు వేచి చూడాలి? ఆ రోజు తొందరలో వస్తుందన్న ఆశ లేదు.. ఎందుకు లేదు?.. ఆ రోజు వచ్చేట్టు తను చెయ్యలేడా? ఆరోజు త్వరలో తను తెప్పిస్తే? అప్పుడు ఆమె వస్తుంది.. ఇన్నాళ్ళూ ఈ ఆలోచనెందుకు రాలేదు తనకి? వట్టి ఫూల్ తను....'

* * *

"పది వేలు."

"పది వేలే!"

"మనిషి ప్రాణం పది వేలన్న చేయదంటారా సార్?"

"సరే.... కాని చాలా జాగ్రత్తగా.... ఏ చిన్న ఆధారం వదలకుండా. ఎవరికీ నా మీద అనుమానం రాకుండా పని జరగాలి."

"సార్.. పదేళ్ళ సర్వీస్ నాది.... ఏం చెయ్యాలో ఎలా చెయ్యాలో తెలుసు – ఆ మనిషి వివరాలు చెప్పండి."

"ఇదిగో యింటి నంబరు- వీధి పేరు.. అతను మిలిటరీలో మేజర్‌గా పనిచేశాడు. యుద్ధంలో రెండు కాళ్ళు పోయాయి— ఎప్పుడూ వీల్ చెయిర్‌లో కూర్చుంటాడు. అతను బొమ్మలు వేస్తుంటాడు. అతని భార్యకి కాలేజీలో ఉద్యోగం. మధ్యాహ్నం మూడు నాలుగు మధ్య మంచి సమయం– ఆవిడ ఐదు వరకు యింటికి రాదు. అతను మూడు గంటలకి లేచి బొమ్మలు వేసుకుంటాడు. ఆ టైముకి పని జరిగిపోవాలి. కాళ్ళు లేనివాడు- పని సుళువుగా అయిపోతుంది ...చాలా జాగ్రత్తగా....ఏచిన్న క్లూ దొరకనీయకుండా జరగాలి. ఇదిగో ఐదు వేలు– పని పూర్తయ్యాక మిగతాది."

* * *

"ఏం-పని సవ్యంగా జరిగినట్టేనా ...." అతని ఆరాటం.

"ఓ.....యీ అబ్దుల్‌గాడి దెబ్బనించి ఏ పిట్టా తప్పించుకోలేదు."

"ఎక్కడ ఏ ఆధారం వదలలేదుగా? గ్లౌస్ వేసుకున్నావా? చెప్పినట్టు రివాల్వర్‌కి సైలెన్సర్ పెట్టడం మరిచిపోలేదుగదా? నీవు యింట్లోకి వెళ్ళడం.రావడం ఎవరూ చూడలేదుగదా?" గాభరా.

"సార్ మీకెందుకు భయం.అన్ని జాగ్రత్తలూ ఎలా చేసుకోవాలో నాకు తెలుసు. ఒక్క గుండుకి నేలకి ఒరిగాడు. అంతే.... అయితే అనుకోకుండా ఆ వేళకి ఒకావిడ లోపలికి వచ్చింది. ..."

"అ....ఆ....ఎవరావిడ? ఎవరు?....నీవు చంపడం చూపిందా?" భయం. చెమటలు.

"ఎవరో తెల్లగా. పొడుగ్గా. అందంగా వుంది. లోపలికొచ్చి నోట మాట రాకుండా నిశ్చేష్టురాలై చూసింది."

'ఓ గాడ్' కీచు గొంతుతో కేక పెట్టాడు.

"గాభరాపడకండి సార్. మరేం భయం లేదు. ఆవిడ నోరెత్తే లోపలే ఆవిడ్ని ఒక్క గుండుకి కాల్చి పారేశాను."

(ఫ్రెడరిక్ ఫ్రాస్ట్ పెద్దకథ చదివాక)

-డి. కామేశ్వరి





WITH THE BEST COMPLIMENTS FROM:

VENKATA S. GORTI

ATTORNEY AT LAW

349 East 149th Street

Suite 710

BRONX, NY 10451.

(212) 292-4403

01845128 4

N. SETHIA (N.Y.), INC.

IMPORTERS OF BURLAP & HEMP

EXPORTS - YOU ASK, WE WILL SUPPLY

Vivek Bendre

VICE PRESIDENT

310 MADISON AVENUE, SUITE 704

NEW YORK, N.Y. 10017

TEL: 212/557-1114/15/54

TLX: WU 128250

# పాలానందం

ప్లాట్‌ఫారమంతా సందడిగా ఉంది వచ్చే పోయే జనంతో - అమ్ముకునే వాళ్ళ కేకలతో.

వరుగులాంటి నడకతో వచ్చి అరటి పళ్లు. నాలుగైదు మేగజైన్స్ చెల్లెలి చేతిలో పెట్టాడు ప్రసాదరావు.

"శ్రీలేఖ! హైదరాబాద్ చేరగానే టెలిగ్రాం ఇస్తావుకదూ!" దిగులుగా తలూపింది శ్రీలేఖ.

"నువ్వలా దిగులుపడితే నాకు కుదురుండదు. సృజన ఉందిగా ఏం భయంలేదు. అయినా బావగారు మరీ అంత అర్జంటుగా పంపమని వ్రాయకపోతే నిన్నిప్పట్లో పంపడం అమ్మకీ.నాకూ కూడా ఇష్టంలేదు· అమ్మకి వంట్లో ఏ మాత్రం బాగున్నా నీకు మీ వదినని తోడిచ్చి పంపేవాడిని"- నొచ్చుకున్నాడు ప్రసాదరావు.

"ఏంటన్నయ్యా! నువ్వు మరీను. నేను మనిషిని కాదేంటి? అక్కయ్యని. బాబుని నేను జాగ్రత్తగానే చూసుకుంటాలే. బాబు ఇప్పుడు మరీ ముద్దొచ్చేస్తున్నాడు కదన్నయ్యా! మూడు నెల్లంటే ఎవరూ నమ్మరు"- బ్రేకుల్లేని కారులా. అనకట్ట లేని ప్రవాహంలా సాగిపోతోంది సృజన వాగ్ధోరణి

ప్రసాదరావు దృష్టంతా శ్రీలేఖ మీదే వుంది. నిండా ఇరవై మూడేళ్ళు లేని శ్రీలేఖ ఇద్దరు పిల్లలకి పురిట్లోనే సంధికొట్టించాడు ఆ భగవంతుడు. ఈ సారి కనీసం ఆరు నెలలయినా అయితే గాని పంపడం ఇష్టం లేదతనికి. కాని కోపిష్టి బావగారికి భయపడి రిజర్వేషన్ దొరక్కపోయినా పంపుతున్నాడు చెల్లెల్ని.

"సృజనా" ఎంతో అవసరం అయితే తప్ప బాబుకి సీసాపాలు పట్టకు. వాడికి అంతగా పడవు. పాలు సీసానిండా పోసి పెట్టింది వదిన. అదిగో ట్రెయిన్ కదులోంది చేతులు లోపలికి తీసుకో సృజనా! శ్రీలేఖా! ఉత్తరం వ్రాయి చేరగానే. బాబు జాగ్రత్త!" రైలు ప్లాట్‌ఫారం దాటి పోతున్నా చెబుతూనేవున్నాడు ప్రసాదరావు.

అన్నగారు కనుచూపుమేర దాటగానే కంపార్టుమెంటు కలియ జూసింది శ్రీలేఖ. సృజన బాబుతో ఆడుకుని మెల్లగా నిద్ర పుచ్చింది. ఎదుటి సీటులో గిరిజన యువతి తప్ప అంతా మగవాళ్ళే.

భయంభయంగా పెద్దకళ్ళతో చూస్తోంది ఒంటిన రవికయినా లేకుండా ఎదుటి సీటు అంచున ఆ యువతి నల్లటి నలుపు· కాళ్ల కిదుక్కులాంటి.పట్టాలు మెళ్ళోపూసలు. కాసంత ఎర్రనిబొట్టు. చింకిచీర. చింపిరి జుట్టు ముడేసింది. ఒన్నసైజు దున్నపోతులా వుంది.

"డర్టీ ఫెలో" -సృజన గొణిగింది- శ్రీలేఖ మనసులో అనుకున్న మాటనే

"అబ్బ ఇలాంటి వాళ్ళని అసలు రైలెక్కనీకూడదు. ఆమడ వరకూ కంపు. ఆ చీర ఏ జన్మనా ఉతికివుండదు. స్నానం చేసి ఎన్నిజన్మలయిందో. కళ్ళలో ఆ పుసులు— ఛీ! మూడేళ్ళొచ్చినా ఆ కుర్ర వెధవ చూడు పళ్లిగ్గా ఎలా....." -ఆ యువతి చన్ను గుడుస్తున్న కుర్రాడిని చూపిస్తూ అక్క చెవిలో గుసగుసలాడింది సృజన.

శ్రీలేఖకి కూడా ఆ మనిషిని చూస్తుంటే కంపరంగానే వుంది. ఇంతలో వెనక కూపేలో గొడవ మొదలయింది. కుర్రాళ్ళెక్కినట్టున్నారు. పాటలు. ఈలలు. కేకలు

పేకాట అయిపోయినట్టుంది. నెమ్మదిగా వీళ్ళ సీట్ల దగ్గరకి చేరి బైటాయించి దొంగ చూపులు. ద్వందార్థపు పాటలు మొదలెట్టారు.

ఇంతదాకా ఆ స్త్రీని చూస్తున్న సృజన. శ్రీలేఖ గాభరాపడ్డారు. వాళ్ళ గోలకి నిద్ర పోతున్న బాబు లేచి ఏడుపు లంకించుకున్నాడు.

"అనుకున్నంతా అయింది. వాడు ఏడిస్తే ఊరుకోబెట్టడం తమవల్ల కాదు పాలిస్తేగానీ ఊరుకోడు."

సృజన నానా తిప్పలూ పడుతోంది.

స్టూడెంట్సంతా విలాసంగా కుతూహలంగా చూస్తున్నారు.

'వాళ్ళు కాస వెనక బెర్తులవైపు వెళ్ళిపోతే బాగుండును. బాబు గుక్కపెడుతున్నాడు కానీ ఇంతమంది కళ్ళు తనని చూస్తుంటే పాలివ్వడం-ఛీఛీ' అంత గాభరాలోనూ మెరుపు మెరిసింది శ్రీలేఖకి.

"సృజనా! పాలసీసా తియ్యి."

తేలిగ్గా ఊపిరి పీల్చిన సృజన అలాగే నిలబడిపోయింది. పాలు- ఉడుకుకి విరిగిపోయి ఉన్నాయి ఇప్పట్లో స్టేషన్ కూడా రాదు పోనీ అక్కని పాలిమ్మని చెప్దామని నోటి చివరిదాకా వచ్చినా అక్కడి వాతావరణాన్ని చూసి జంకింది సృజన.

బాబు గోల ఎక్కువయిపోయింది. కక్కటిల్లిపోతున్నాడు. కలత నిద్దరయింది- అందులో ఆకలి కూడా రేగినట్టుంది. వాడిని ఆపడం ఎవరితరమూ కావడంలేదు. మనసు లేని మనిషిలా పరిగెడుతూంది రైలు.

శ్రీలేఖ తల్లి మనసు కొట్టుకుపోతోంది కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగాయి.

"అక్కా"— బేలగా. నిస్సహాయంగా చూసింది సృజన. ఆ పిల్లకి ఏం తోచడం లేదు.

'ఆ కుర్రాళ్ళలా నిరాక్షిణ్యంగా పత్తికాయల్లా కళ్ళు తెరుచుకుని చూస్తుంటే అక్క ఎలా—'

శ్రీలేఖకి దుఃఖం ముంచుకొచ్చింది. బాబుని సృజన కందించి వాడి ఏడుపుని వినలేనట్టు లేచి టాయ్‌లెట్ వైపు నడిచింది.

నాలుగడుగులు వేసిందో లేదో- తుఫాను వెలిసినట్టు. ఒక్కసారిగా బాబు ఏడుపాగిపోయింది. దడదడలాడే గుండెతో ఏమయిందోనని వెనుదిరిగిన శ్రీలేఖ విశ్చేష్టురాలయి నిలబడిపోయింది.

కుర్రాళ్ళ కేకలు సడెన్‌గా ఆగిపోయాయి. ఆ దృశ్యానికి సిగ్గుపడుతున్న దానిలా తల వంచుకున్నా ఆనందిస్తోంది సృజన. "మాతృత్వం" పేరుతో చెయి దిరిగిన చిత్రకారుడు గీసిన బొమ్మలా- -డర్టీ ఫెలో- గిరిజన యువతి- నల్లదున్నపోతు- నిర్వికారంగా పళ్లిగ్గా- సిగ్గులేకుండా రవిక లేని శరీరంతోనే బాబుని గుండెకు హత్తుకుని పాలిస్తోంది

ఆమడ దూరం కంపు కొడుతున్న ఆ చింకి చీరనే బుల్లి చేతులతో తడుముతున్నాడు బాబు కాళ్ళాడిస్తూ.

— ఎ. వి. శేషారత్నం


*"You Only Need Experience, Established and Reliable Travel Service When You Fly, Why Not Try Us."*

**FOR ALL YOUR DOMESTIC & INTERNATIONAL TRAVEL NEEDS PLEASE CALL**

**RAMESH SAKARIA**

**FUTURES TRAVELS INC.**

IATA (ATC)

Complete Travel Service
260 5th Ave., Suite 1206, NYC, NY 10001
**Office (212) 532-2180 • Res. (212) 343-1379 eve.**
Remember to Call Futures for Your Trip to Florida this Summer for Motel Accomodation



VRD SYSTEMS

CONSULTANTS

SPECIALIZES IN

IMS
CICS
IDMS

13 AGATHA DRIVE
EDISON
NEW JERSEY 08817
(201) 287-2189

# సన్నుతి

– ప్రొఫెసర్ వేమూరి వేంకటరామనాధం*
NAIROBI, KENYA

[illegible]

నిగనిగ లాడు నీ చరణ నీరజ రేఖల నంటి యుంట స
ట్లుగ ననయమ్ము దివ్యరుచిలో విలసిల్లెడు పళ్ళెరమ్మునన్
ధగధగ లాడు మేల్పయిడి తళ్కుల చిమ్మెడు నీదు పాదుకల్
తగిలియు తాకనట్లు నను దగ్గఱి ముందల నంటు లిప్తలో.

ఏవో యెన్నడు కాన నట్టి వెలుగుల్ పృథ్వీ తలాసాధ్య శో
భా విన్యాసముతోడ నాదు కను జెప్పల్ కంపిలం జేసి స
ట్లేవో యెన్న డెఱుంగ నట్టి రవముల్ గీర్వాభషోంకార భా
వావేశ మ్మొదవింకించు నట్టు లనిపించున్ పారవశ్యస్థితిన్.

ఆది వరాహుడు

ఆదివరాహుండే తన విహారములో నొక కొంతమేర ని
న్నాదు కొనంగ నిచ్చెగద యప్పటి లెక్క నలంతి యద్దెపై
నేదా కుటీర మొండు వెలయించి వసింతు వటంచు నెంచి. నీ
వో దొర వోలె పైడిపొర లూదిన గోపురమున్ వెలార్చుటే
కాదు కనుల్ కదల్పకయె కొన్నలు కొల్లలుగా గడింతు వే
లాది జనుల్ త్వదీక్షణ విలాసము నందగ వచ్చు వేళలన్.

పాపమ్మొ ధనదాయకాచలపు భూస్వామిత్వమున్ గల్గియున్
నీ పైకమ్మున నల్పభాగ మయినన్ లేకుండ. కోనేటికిన్
దాపై నిల్చిన చెట్టునీడ నొక పొంతన్ చిన్నిగేహమ్మునన్
నేపథ్య ప్రతిమా విశేషము వలెన్ నీ యన్న నిల్వంబడున్.

అన్నకు నీవు స్వల్పమగు నద్దె యొసంగిన నేమి యాయె. నీ
కున్న ఋణమ్ము లన్నియును నున్నవి యున్నటు లున్న
వెన్ని సం
వన్నిధు లంతు లేనటులు వచ్చెన. నే గతి యప్పుపత్రమం
దున్నవొ వడ్డి చెల్లు షరతుల్ పరిశీలన చేసినా వొకో.

గోవిందరాజు

కొంతన్ వచ్చిన [illegible] [illegible] [illegible] గోవిందరా [illegible] నెం
తలుగా కాలము సాగి పోవలెనొ యేనాడో కుబేరుండు తి
ర్మల వెంకన్నకు నిచ్చి యున్న ఋణ సర్వస్వమ్ము చెల్లౌట కీ
కలికాల [illegible] చాలునొకొ. నిక్కం బిద్ది మా మంచికే.

*Our contributor*: PROF. V. V. Ramandham was a professor of Commerce in Andhra & Osmania University. After spending nearly 20 years in the U.N. New York he is on a special assignment in Kenya. Prof Ramanadham is an author of many dance dramas and poems.




## ధర్మచిక్కులు

రోడ్డు పక్కన కూర్చున్న బిచ్చగాడికి రోజూ పది పైసలు వేసేవాడు ధర్మారావు. బిచ్చగాడు వూరికే తీసుకోడం ఇష్టం లేక పది పైసలు ముష్టివేసిన వారికి ఒక షూ లేసు యిస్తుండే వాడు. ఓ రోజు పది పైసలు వేసి వెళ్తున్న ధర్మారావుని చెయ్యిపట్టుకుని ఆపాడు. షూ లేసు పదిహేను పైసలు అయ్యింది-అన్నాడు వీర ముష్టి విష్కర్షగా.

For Your Dining Pleasure
Visit



VEENA
INDIA RESTAURANT

Vegetarian & Non-Vegetarian
North & South Indian Cuisine

75-14 Broadway
ELMHURST, NEW YORK 11373

(212) 672-0100

Lunch Friday thru Sunday
Dinner: Tuesday thru Sunday
Closed—Monday

VEENA THALI ...ONLY $4.95

## ANSWERS TO TELUGU JYOTHI'S QUESTIONS

1. "I love N.Y." and "I ♥ N.Y" etc were designed by Milton Gleser, who has been an advertisement consultant for many a firm from several years. He lives in Manhattan, and is a multi-millionare; and he has several hundreds of patrons. Presently, he is doing solely for Grand Union under a specific term contract.
2. The American Automobile Association started in 1902, with a bunch of dedicated workers who wanted to help the ever-increasing demand of American tourists. The Club opened its membership, and within few months, several hundred became members. It had a meteoric rise - has now about 1000 AAA affliated club offices, where the members are served with any detail they wish to know about any particular place. As you know they supply the maps, the tour routes, etc etc.
3. The biggest clock in the world until recently was on the New Jersey waterfront in Jersey City in the Colgate plant. It was 54 feet in diameter and could be seen from any top place in Manhattan. Recently, a 59 feet diameter clock constructed at Tokachigogo, Japan just took the credit.
4. Kitt's, or blumblebee, bat is considered as the smallest mammal. It was 'discovered' in 1973 and lives in remote limestone caves in Thailand-
5. The giant raflesia of Indonesia produces 3 foot wide flowers. The plant itself is parasitic and is a vine, growing in rainforests, on bigger plants.
6. The largest of all cornivores, is the Alaskan Brown bear, called Kodiaks. (amongst land cornivores). Of course whales are the largest carnivores amongst both land and water animals. Elephants and rhinos are vegetarians.
7. The first creatures known to be human-the first of the family Hominidae, those primates who walk on specially modified hind legs and use their hands primarily to manipulate their environments- appeared in Africa around six million years ago in the form of australopitheclines, the so called southern apes. They were about 5 feet tall, bipedal, and had very large teeth. They were described as 'apes with human bodies' and 'people with apes' heads'.
8. Burma-Shave advertisements are 'piece-meal' advertisements, which appeared on roadside, spaced so they could be read sequentially by motorists driving by : for example : Don't take a curve/ at 60 mph/ we hate to lose/ a custo-mer/ Burma-Shave.

   They appeared from 1925 to 1963, until one state after another, banned such due to distraction by motorists and resultant accidents.
9. Byrd, Richard E, a navy captain, was the first to fly over the North Pole in 1926. He won the Congressional Medal of Honor and Byrd was promoted to Commander and later to Rear Admiral. He was the last person to bid Charles Lindbergh farewell on his historic trans-atlantic flight in May 1927.
10. Before "S.O.S" came into use as the international distress signal, the code was "C.Q.D" meaning "come-quick-danger".
11. The famous cable cars of San Francisco ! Although virtually ever other city in USA have 'taken' them off from their streets (I am sure, you know New York also had cable cars, before the underground railway system came in) the Federal Govt and City of San Francisco have decided to keep the cable cars running as long as possible, even at terrific loss !
12. The youngest runner in NY marathon 1984 was David Owen of Manhattan, 16 yrs and 3 days old (minimum age for competing is 16 yrs); and the oldest was Noel Johnson from California, 85 years old. author of the famous book, "A Dud at 50, A Stud at 60".
13. Both refer to the quality or purity of a particular breed. Usually the word 'thoroughbred' is used for horses (and sired by champions), while the word 'purebred' is used for dogs.
14. From 1910 to 1945 (end of WW II), Korea was mercilessly exploited by Japan as its 'colony', and virtually used them as slaves. After the War, Japan paid reprtedly considerable sums of money to Korea as repatrition, but who in Seoul got the money is not known. Relations between the two countries had been very cool, since then. In September 84, when President Chun Doo Hwan of Korea visited Japan, the Prime Minister of Japan, Nakasone apologised on behalf of his nation for "the ravages, trouble and ruinous damage" Japan has caused to Korea, and also "to prevent their repetition"

Continued on page no.

Telugu Jyothi's 20 Questions-answers continued.

15. Grete Waitz of Norway won the New York marathon six times so far - in 1978, 1979, 1980, 1982, 1983 and in 1984. So far, this 31 year old has finished the marathon in less than 2½ hours eight times. The 1984 victory was the most notable in her life, as she ran the race with severe pain abdomen, and diarrohoea, after she ran a few miles into the race.

16. The word 'Iron Curtain' was coined by Sir Winston Churchill, war-time Prime Minister of England, for the 'invisible barrier between the free world and the communist countries', a barrier created by such means as censorship and prohibition of free travel, etc.

17. Prize Court is a court of law set up in time of war to decide whether a ship and its cargo, captured by the navy is a lawful prize or not. If it is decided that the captured ship is an enemy property or a cargo is contraband, they are sold and the proceeds thereof are distributed amongst all the members of the navy at the end of the war.

18. Varahagiri VenkataGiri, in 1975. (Short name : V.V.Giri). Although Dr S. Radhakrishnan was an Andhra by birth, he later claimed himself with Madras (Tamilnadu). He was awarded Bharata Ratna in 1954.

19. The only independent 'Hindu' state/country in the world is Nepal. As you know, the ever-increasing-in-height, Mt Everest is in Nepal and is in between India and Tibet. A constitutional monarchy with a cabinet of ministers, elected by people, rule the country.

20. Many of you may not know, but J R D Tata owned both of them as "Tata Airlines", and NOT the British ! As soon as India got its Independence, JRD Tata wanted Govt of India to take them over and he himself wanted the airlines in two divisions - one for local (domestic) and one for International lines. For quite a long time, he was the Chairman of the Board of Civil Aviation, until Morarji Desai, Prime Minister, after Indira Gandhi's defeat in 76, wanted him to pass orders to ban alcohol and its related beverages even during International flights , when he resigned.

ANSWERS ON PAGE

WITH THE BEST COMPLIMENTS FROM

# FLUSHING CARPET CENTER

36-51 MAIN STREET, FLUSHING, N.Y.

Monday-Friday 9:30 A.M.-9:00 P.M.
Saturday 9:30 A.M.-6:00 P.M., Sunday 11 A.M.-5:00 P.M.

353-5000

FROM STORE TO FLOOR IN JUST ONE DAY

**On Sale**

OVER 50,000 SQ. YDS. IN STOCK

INCLUDING 1984 STYLES AND COLORS SUCH AS • Bigelow • Downs • Cabin Craft • Lees • Mohawk • Masland • Etc.

SPECIAL SALE ITEMS EVERY WEEK

10% REDUCTION WHEN YOU BRING THIS AD

CALL: Mr. ALI REZWANI

సినిమా కబుర్లు ★ ఉషా ముళ్లపూడి

# అసెంబ్లీ ఎన్నికల నాటికి దాసరి "మహాత్ములారా మళ్లీపుట్టండి"

శ్రీ సారథీ స్టూడియోస్ మూడవ ఫ్లోర్‌లో జగపతి వారి హాస్య వ్యంగ్య చిత్రం "లంచావతారం" షూటింగ్ జరుగుతోంది.

ఫ్లోర్‌లో కోర్టు సెట్ వేశారు. అది యన్స్‌లో కూర్చున్న శ్రీవిద్య, రజని, మాడా, మూర్తిలమీద రియాక్షన్ తీశారు.

తరువాత కెమెరా మూమెంట్‌ను మార్చుకుంటున్నారు. అంతలో మేకప్ వేసుకొని వచ్చారు దాసరి. పంచెపై బెల్ట్ పెట్టి,పైన దారలకోటు వేసుకొని, తలపాగా పెట్టుకొని, కళ్ళద్దాలు ధరించి, రుద్రాక్షమాల వేసుకొని ఓ ప్రత్యేకమైన గెటప్‌లో కనిపించారు దాసరి.ఆయన్ని వెంటనే గుర్తు పట్టడం కష్టమైంది.

"ఇందులో నాది అవతారం పాత్ర. లంచావతారం క్యారెక్టర్. వెరీ ఇంట్రస్టింగ్ రోల్" అని చెప్పారు దాసరి.

"కొన్ని పాత్రలు నేనే ధరించాలి. నా కోసమే అవి క్రియేట్ చెయ్యబడతాయేమో అనిపిస్తుంది" అని నవ్వారు దాసరి.

అంతలో శ్రీవిద్య వచ్చి కూర్చుంది. "నా ప్రక్కన నటిస్తున్నది, సర్వనార్థి బాగా సరిపోతుంది కదా!" అన్నారాయన.

దాసరి మాటలకు చిన్నగా నవ్వుకొంది ఒకసారి తన వంక తిప్పి చూసుకున్న శ్రీవిద్య.

"శ్రీవిద్య నా తొలి చిత్రం "తాతా మనవడు"లో నటించింది" అని చెప్పారు దాసరి.

"అవును. ఒక పాటలో నటించాను" అన్నదామె.

"ఏ పాట?" అని అడిగాను.

"రాయంటి నా మొగుడు రంగమెల్లి తిరిగి రాలేదు' అన్న పాట నా మీద చిత్రీకరించారు."

"ఆ పాటలో శ్రీవిద్య బాగా యాక్ట్ చేసింది కదూ!" అన్నారు దాసరి.

"తూర్పు - పడమర"లో మర్చిపోలేని రోల్ శ్రీవిద్యది. అదే అంటే దర్శకుడు దాసరి "మరి రెండు చిత్రాలలో కూడా నటించాను. మళ్ళీ చాలా సంవత్సరాల తరువాత ఆయన దర్శకత్వంలో నటిస్తున్నాను" అని చెప్పింది.

"నా నూరవ చిత్రం "సృష్టి" అదిబహుశ 1986 లో కావచ్చును. ఆ చిత్రంతో దర్శకుడుగా నేను రిటయిర్ అవుతాను" చెప్పారు దాసరి.

"మరి మీ మొదటి చిత్రంలో నటించిన నాకు నూరవ చిత్రంలో అవకాశం ఇవ్వరా?" అడిగింది శ్రీవిద్య.

"తప్పకుండా. అందులో నువ్వు నా నాయికవి" చెప్పారు దాసరి.

"థాంక్యూ" అన్నదామె

తరువాత చర్చ రాజకీయాలమీదకు మళ్ళింది. "మీరుకూడా పాల్గొంటున్నారని అనుకుంటున్నారు. మీ అభిప్రాయం ఎలాఉంది" అని అడిగితే—"అడగటానికైతే అడిగారుకానీ నేను ఎటువైపూ వెళ్ళి ప్రచారం చెయ్యదల్చుకోలేదు " అని స్పష్టంచేశారు దాసరి.

"ఎమ్. యల్. ఏ.ఏడుకొండలు" లాంటి రాజకీయ చైతన్యం కలిగిన చిత్రం నిర్మించిన మీరు రేపు వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు అలాంటి ప్రయత్నం ఏమైనా చెయ్యాలను కుంటున్నారా?"

"తప్పకుండా. ఆ ఆలోచనవుంది. చెయ్యాలనే సంకల్పమూ వుంది" చెప్పారు దాసరి.

"దాని వివరాలు చెప్తారా?"

"అప్పుడే వద్దు. అయినా "మహాత్ములారా మళ్ళీ పుట్టండి" అన్న టైటిల్ తో తీద్దాంఅనుకుంటున్నాను" చెప్పారు దాసరి.

అంతలో షాట్ రడీ అయ్యింది. దాసరి బోన్‌లో నుంచొని వుంటారు. సాక్షి రంగారావు జడ్జి పాత్రలో వున్నారు.

సైలెన్స్, యాక్షన్ అన్న తరువాత "మిస్టర్ జస్టిస్ ఒక నాణానికి రెండు వైపులు, ఒక కత్తికి రెండు వైపులు ఎలా వుంటాయో, అలాగే ఒక క్యాసెట్ కి కూడా రెండువైపులు వుంటాయి. ఒక ప్రక్కన వున్నది విని న్యాయం చెప్పటం సబబుకాదు. రెండో ప్రక్క కూడా వినమని నా విన్నపం." అన్నారు దాసరి.

ఆయన డైలాగ్ చెప్పే పద్ధతికి శ్రీవిద్యతోసహా అందరూ నవ్వును ఆపుకోలేకపోతున్నారు. దాసరి యాక్షన్‌కి సాక్షి రంగారావు రియాక్షన్ ఎంతో హాస్యాన్ని సృష్టించింది.

తరువాత బయట కొన్ని సన్నివేశాలు తియ్యడానికి అసిస్టెంట్స్‌కి చెప్పి ఏర్పాట్లు చెయ్యమన్నారు. అప్పుడే నటుడు కొంగర జగ్గయ్య వచ్చారు.

"మీరు కాంగ్రెస్(ఐ) తరపున ప్రచారం చేస్తారని పత్రికలు రాశాయి!!"

"ఆ... లోకసభ ఎన్నికల ప్రచారంలో పాల్గొనలేదు. పాల్గొంటానని నేను చెప్పనూ లేదు కూడా. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ కూడా నేను కాంగ్రెస్ వాదినే. అయితే వచ్చే అసెంబ్లీ ఎన్నికల విషయంలో మాత్రం యాక్టివ్‌గా వుండాలని అనుకుంటున్నాను" అని చెప్పారు జగ్గయ్య.

జగపతి సంస్థ నిర్మిస్తున్న "లంచావతారం" చిత్రంలో దాసరి, జగ్గయ్య, శ్రీవిద్య, రజని, సుధాకర్ అల్లు రామలింగయ్య, బాలాజీ, సాక్షి రంగారావు, మాడా, మూర్తి, జవ్వాది అదోనిలక్ష్మి జ్యోతిలక్ష్మి మొదలైన వారు నటిస్తున్నారు.

ఛాయాగ్రహణం : సెల్వరాజ్. సంగీతం : కె. వి. మహదేవన్.

నిర్మాత: వి.బి.రాజేంద్రప్రసాద్. సమర్పణ : కృష్ణ ప్రసాద్. స్క్రిన్‌ప్లే, మాటలు, దర్శకత్వం : దాసరి నారాయణరావు.

అక్కడి నుంచి అన్నపూర్ణ స్టూడియోకి వెళ్ళడం జరిగింది.

రెండవ ఫ్లోర్ ఎదురుగా వేసిన సెట్లో యస్. యస్. క్రియేషన్స్‌వారి "ముచ్చటగా ముగ్గురు" చిత్రం షూటింగ్ జరుగుతోంది.

ఆ వేళ చంద్రమోహన్, తులసి పూర్ణిమల మీద చిత్రీకరిస్తున్నారు దర్శకుడు రేలంగి నరసింహారావు.

చంద్రమోహన్ హడావుడిగా ఇంట్లోకి వస్తాడు. తులసి పూర్ణిమ అతని కంగారుకి కారణమేమిటో తెలుసుకోవాలనుకుంటారు. అయితే "పోలీసులు వస్తున్నారు. తరుముకు వస్తున్నారు. నన్ను పట్టుకుపోవడం ఖాయం" అని భయపడుతుంటాడు. సరిగ్గా అప్పుడు తలుపుమీద టకటక శబ్దం వినిపిస్తుంది. పూర్ణిమ వెళ్ళి తలుపులు కొంచెం తెరిచి చూసి "వాళ్ళే, వాళ్ళే" అని తలుపు మూసి వేస్తుంది.

వాళ్ళే అన్న పిలుపు విని చంద్ర మోహన్ ఇంకా కంగారు పడతాడు. తులసి,చంద్రమోహన్‌ని పేరేయాంకి తీసుకువెడుతుంది దాచిపెట్టడానికి. ఈ హడావుడి.కంగారు సన్నివేశాన్ని చక్కగా తీశారు రేలంగి.

ఆ తరువాత చంద్రమోహన్. తులసిల మీద మరో షాట్ తీశారు.

చిత్రమంతా నవ్వులు విరజిమ్ముతున్నాయ్ అని నిర్మాత సురేంద్రతో అంటే, "అనుకుంది అలాగే ప్లాన్ చేశాం" అని చెప్పారు.

"స్క్రిప్టు ముందు తయారుచేసుకున్నాము. చాలా బాగా వచ్చింది. సెట్లో అవసరం అనుకుంటే తప్ప చిన్న మార్పులు కూడా చెయ్యడం లేదు" అని వివరించారు.

"ఈ షెడ్యూలులో నాలుగు పాటలను చిత్రీకరిస్తున్నాం" అని చెప్పారు సురేంద్ర

దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ "మాకు నవ్వులతో మంచి కాలక్షేపం అవుతుందండి. మేము నవ్వుకుంటూ ప్రేక్షకులని కూడా నవ్వుల్లో ముంచుతున్నాం. ఎదుటివాళ్ళను నవ్వించడం చాలా కష్టం. నవ్వేకదా ఆరోగ్యం, నవ్వే సదాఆహ్లాదానికిమూలం" అని నవ్వును విపులీకరించారు రేలంగి.

తరువాత మొదటిఫ్లోర్‌లో జరుగుతున్న పద్మాలయావారి "పాతాళ భైరవి" హిందీ చిత్రం షూటింగ్‌కి వెళ్ళడం జరిగింది.

ఫ్లోర్ బయట జితేంద్ర, నిర్మాత హనుమంతరావు కూర్చొనివున్నారు.

ఏమిటి విశేషాలు అని జితేంద్రని అడిగితే, "విశేషాలన్నీ జర్నలిస్టు దగ్గరే వున్నాయి. మాకేం తెలుసు" అని జోక్ చేశారు.

"హనుమంతరావుగారిని అడగండి" అని చెప్పాను.

"చెప్పండి" అని హనుమంతరావుని అడిగారు జితేంద్ర.

"నేను చెప్ప కూడదు" అంటూ తప్పుకున్నారు హనుమంతరావు.

"సార్ రెడీ" అంటూ అసిస్టెంట్ డైరెక్టరు వచ్చారు.

జితేంద్ర, హనుమంతరావు లేచి సెట్లోకి వెళ్ళారు.లోపల జయప్రద, అమ్జాద్‌ఖాన్ వున్నారు.

లోపల రాజప్రాసాదం సెట్‌ను వేశారు. అది ఎంతో ఆకర్షణీయంగా మళ్ళీ మళ్ళీచూడాలనిపించేలా వుంది.

ముందు జితేంద్ర, అమ్జాద్‌ఖాన్ మీద ఓ షాట్ తీశారు దర్శకుడు బాపయ్య.

తరువాత వి.యస్.ఆర్. స్వామి కెమెరా మూమెంట్స్ మార్చుకుంటున్నారు.

చిత్రం ఎంతో సంతృప్తికరంగా, ఆసక్తిగా వస్తోందని దర్శకుడు బాపయ్య చెప్పారు. ఈ చిత్రం పద్మాలయాలోను, అన్నపూర్ణాలోను వేసిన సెట్స్‌లో చిత్రీకరించామని, ఈ షెడ్యూలు పూర్తి అయ్యిందని ఆయన చెప్పారు.

ఈ చిత్రంలో జితేంద్ర, జయప్రద, అమ్జాద్‌ఖాన్, ప్రాణ్, కాదర్‌ఖాన్, శక్తికపూర్, అస్రాని, బిందు, అల్కా, ప్రేమ్‌నారాయణ్, సోమానంద్, నిరుపరాయ్, పిత మొదలైనవారు నటిస్తున్నారు.

ఛాయాగ్రహణం : వి.యస్.ఆర్. స్వామి. సంగీతం : బప్పీలహరి. మాటలు : కాదర్‌ఖాన్. ఆర్ట్ : భాస్కరరాజు. నిర్మాత: హనుమంతరావు. దర్శకత్వం బాపయ్య.

—భగీరథ



"ముచ్చటగా ముగ్గురు" వర్కింగ్ స్టిల్





"లంచావతారం" వర్కింగ్ స్టిల్

## అయిదు కోట్లు వసూలు చేయనున్న తెలుగు చిత్రం

'నటరత్న' ఎన్. టి. రామారావు దర్శకత్వం వహించి నటించిన 'వీర బ్రహ్మేంద్రస్వామి చరిత్ర' చిత్రం గత 50 ఏళ్ళ చలన చిత్ర చరిత్రలో ఏ చిత్రమూ వసూలు చేయనంతగా వసూలుచేయ గలదని చలనచిత్ర ప్రముఖులు అభిప్రాయ పడుతున్నారు. కొందరు 2 కోట్లు అంటే మరి కొందరు 5 కోట్లు అని, అంతకన్నా కాదు పది కోట్లు వసూలు చేస్తుందనీ చర్చలు వినిపిస్తున్నాయి.

నటరత్న చలనచిత్ర రంగం నుండి విరమించిన రెండు సంవత్సరాల తర్వాత విడుదలయిన ఈ చిత్రం సృష్టిస్తున్న చరిత్ర చలన చిత్ర చరిత్రలోనే అపూర్వం అంటున్నారు.



# COME SEE INDIA THROUGH OUR EYES.



India. Exotic. Mysterious. A land like no other.

White tigers. Pink cities. Sacred rivers. Enchanted days and nights.

The incredible variety of India is matched only by the incredible variety of Air-India tours.

Tours to match your desires and interests.

We have a lot more tours than anyone else because, obviously, no one knows India like we do.

Ask your travel agent or fill in this coupon.

We'll be seeing you.

**AIR-INDIA**
400 Park Avenue, New York, NY 10022
Tell me all about your India tours.

Name ____________________

Address ____________________

City, State, Zip ____________________

Phone ____________________

My travel agent is ____________________

**The Festival of India is coming to the USA in 1985-1986**

**एअर इंडिया AIR-INDIA**

TOLL-FREE RESERVATIONS
Continental U.S. 800-223-7776; N.Y. City 212-751-6200

TELUGU FINE ARTS SOCIETY PROUDLY PRESENTS

KRODHANA UGADI CELEBRATIONS

MARCH 30,1985, SATURDAY, 3.00 PM.

CONACKAMACK MIDDLE SCHOOL, WITHERSPOON ROAD, PISCATAWAY, NEW JERSEY.

## PROGRAM

MC: Mrs. Vijaya Chalikonda

1. Prayer: Mrs. Prabha Raghunathan
2. President's Remarks: Dr. R.K. Jonnada
3. Pancha Veena: Produced By Mrs. Amba Rao
   Miss Lakshmisaranya Rao, Miss Srividya Nagarajan, Miss Aruna Subrahmanyam, Miss Leela Ramanadham, Mrs. Rajam Venkataraman
   Mridangam: Mr. Dilip Nambiar, Tambura: Miss Kalyani Mohan & Mrs. Prabha Raghunath
4. Group Dance: Miss Padma Jonnada, Miss Vasavi Kondisetti, Miss Pratibha & Miss Vijaya Potharlanka
5. Classical Music: Vocal: Mr. Anup Kauta
   Mridangam: Mr. Satish Kauta
6. Dance: "Bhakta Prahlada"
   Miss Shanti Yarlagadda
7. Drama: "VEENA ON THE ROOF" by TYA
   Introduction: Miss Renuka Umashanker
   Written by: Mr. Hari Bezwada, Directed & Choreographed by: Miss Madhavi Manduru
   Father Rajesh: Mr. Madhu Jonnada; Mother Jaya: Miss Sumana Rao; 1st daughter Janaki: Miss Lakshmi Rao; 2nd daughter Meena: Miss Kalyani Rao; 3rd daughter Shobha: Miss Usha Raghunathan; Matchmaker Sastri: Mr. Hari Bezwada; Stone Mason Gurudev: Mr. Sudhir Kondisetti; Rajesh's mother Savithri: Miss Pratibha Potharlanka; Stone mason's wife Sudha: Miss Rani Bandaru; Tailor Shyam: Mr. Vinod Das; Sanskrit teacher Ravi: Mr. Lalit Vadlamani; Muslim Javed: Mr. Madhav Rao; Muslim friend Ahsan: Mr. Venu Bandaru; Muslim friend Manzoor: Mr. Srikanth Tangirala; Inspector & Beggar: Mr. Srinivas Tangirala; 4th daughter Gita: Miss Kamala Mantha
8. Mimicry: Dr. K.V.R. Chari
9. Dance: Mr. Krishna Kumar Otla
10. Mridangam: Mr. Sapan Polepalle
11. Dance: "Krishna": Miss Devasena Vallabhaneni
12. Group Dance: "Lava Kusa": Miss Venkata-Lakshmi and Miss Radhika Kuchipudi
13. Dance: Miss Radhika Kunamneni
14. Drama: "WANTED FATHERS" by ADIVISHNU
    Directed By: Mrs. Vijaya Chalikonda
    Bobji: Mr. Lakshminarayana Tangirala; Chittibabu: Dr. K.V.R. Chari; Subba Rao: Mr. Ramakrishna Chalikonda; Srinivasulu: Mr. Murali Manikonda; Radha: Mrs. Madhavi Vemuri
15. Vote of Thanks: Mr. Rammohan Ammanamanchi
16. SUMPTUOUS FEAST.

తెలుగు కళా సమితి సగర్వంగా సమర్పించు

క్రోధన ఉగాది వేడుకలు

మార్చి 30, 1985, శనివారం మ॥ 3 గం॥

## కార్యక్రమము

MC: శ్రీమతి విజయ చలికొండ

1. ప్రార్థన: శ్రీమతి ప్రభ రఘునాథన్
2. అధ్యక్షుని స్వాగతం: డా. రామకృష్ణ జొన్నాడ
3. పంచవీణ: నిర్వహణ: శ్రీమతి అంబా రావు
   కుమారిలు లక్ష్మీశరణ్యా రావు, శ్రీవిద్య నాగరాజన్, అరుణా సుబ్రహ్మణ్యం, లీలా రామనాథం, శ్రీమతి రాజం వెంకట్రామన్,
   మృదంగం: మాస్టర్ దిలీప్ నంబియార్; తంబూర: కుమారి కళ్యాణి మోహన్, శ్రీమతి ప్రభ రఘునాథ్
4. బృందనృత్యం: కుమారిలు పద్మ జొన్నాడ; వాసవి కొండిశెట్టి, ప్రతిభ పోతర్లంక; విజయ పోతర్లంక
5. శాస్త్రీయ సంగీతం: గాత్రం: మాస్టర్ అనూప్ కౌతా
   మృదంగం: మాస్టర్ సతీష్ కౌతా
6. నృత్యం: "భక్త ప్రహ్లాద"
   కుమారి శాంతి యార్లగడ్డ
7. నాటిక: "వీణా ఆన్ ది రూఫ్" by TYA
   పరిచయం: కుమారి రేణుక ఉమాశంకర్
   రచన: మాస్టర్ హరి బెజవాడ; దర్శకత్వం మరియు నృత్యదర్శకత్వం: కుమారి మాధవి మండూరు
   తండ్రి రాజేష్: మాస్టర్ మధు జొన్నాడ; తల్లి జయ: కుమారి సుమన రావు; మొదటి కూతురు జానకి: కుమారి లక్ష్మి రావు; రెండవ కూతురు మీనా: కుమారి కళ్యాణి మోహన్ మూడవ కూతురు శోభ: కుమారి ఉషా రఘునాథన్ పెళ్ళిళ్ళ పేరయ్య శాస్త్రి: మాస్టర్ హరి బెజవాడ; మేస్త్రీ గురుదేవ్: మాస్టర్ సుధీర్ కొండిశెట్టి; రాజేష్ తల్లి సావిత్రి: కుమారి ప్రతిభ పోతర్లంక; మేస్త్రీ తల్లి సుధ: కుమారి రాణి బండారు; టైలర్ శ్యామ్: మాస్టర్ వినోద్ దాస్; సంస్కృత ఉపాధ్యాయుడు రవి: మాస్టర్ లలిత్ వడ్లమాని; ముస్లిం జావేద్: మాస్టర్ మాధవ్ రావ్; ముస్లిం స్నేహితుడు అహసన్: మాస్టర్ వేణు బండారు; ముస్లిం స్నేహితుడు మంజూర్; మాస్టర్ శ్రీకాంత్ తంగిరాల; ఇన్స్పెక్టర్ మరియు బిచ్చగాడు: మాస్టర్ శ్రీనివాస్ తంగిరాల
   నాలుగవ కూతురు గీత: కుమారి కమల మంథా
8. ధ్వన్యనుకరణ: డా. కే. వి. ఆర్. చారి
9. నృత్యం: మాస్టర్ కృష్ణకుమార్ ఓట్ల
10. మృదంగం: మాస్టర్ సపన్ పోలేపల్లి
11. నృత్యం: "కృష్ణ": కుమారి దేవసేన వల్లభనేని
12. బృందనృత్యం: "లవకుశ": కుమారిలు వెంకటలక్ష్మి, రాధిక కూచిపూడి.
13. నృత్యం: కుమారి రాధిక కూనమనేని
14. నాటిక: "వాంటెడ్ ఫాదర్స్" రచన: శ్రీ ఆదివిష్ణు
    దర్శకత్వం: శ్రీమతి విజయ చలికొండ
    బాబ్జీ: శ్రీ లక్ష్మీనారాయణ తంగిరాల; చిట్టిబాబు: డా. కే. వి. ఆర్. చారి; సుబ్బారావు: శ్రీ రామకృష్ణ చలికొండ; శ్రీనివాసులు: శ్రీ మురళి మాణికొండ రాధ: శ్రీమతి మాధవి వేమూరి.
15. వందన సమర్పణ: శ్రీ రామ్మోహన్ అమ్మనమంచి
16. షడ్రసోపేతమైన విందు భోజనము.

DONATION: ADULT MEMBERS $5; ADULT NON-MEMBERS $6; STUDENTS $3; CHILDREN (10-18 yrs.) $2. UNDER 9 $0